నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 13, ఏప్రిల్ 2023 16 పేజీలు



2లో...

# పాజిటివ్ దృక్పథం అలవడాలి

**రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి**

సూర్యాపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:
విద్యార్థులు, యువత పాజిటిల్ దృక్పథాన్ని అలవర్చుకోవాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పిలుపునిచ్చారు. తద్వారా

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 35
సహర్
ఉ॥ 04 : 35



# జీతాలు రాక.. ఇబ్బందులు



**బజారున పడ్డ "మిషన్ భగీరథ" ల్యాబ్ సిబ్బంది**
**ఏడాది నుండి జీతాలు రాక అల్లాడుతున్న కుటుంబాలు**
**రాష్ట్ర వ్యాప్తంగా 320 మందికి రూ.7 కోట్లకుపైగా బకాయిలు**

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : గ్రామాలలోని తాగునీటి నాణ్యతా ప్రమాణాలను గుర్తించి ఫలితాలు ఇచ్చేటువంటి ల్యాబ్ సిబ్బందికి ఏడాది కాలానికి పైగా జీతాలు రాక కుటుంబ పోషణ గడవక రోడ్డున పడ్డ దుస్థితి నెలకొంది. గ్రామీణ నీటి సరఫరా శాఖలో పనిచేస్తున్న ల్యాబ్ సిబ్బంది తెలంగాణ ప్రభుత్వం వచ్చిన దగ్గరి నుంచి వీరందరికీ మిషన్ భగీరథ కింద చేర్చుకున్నారు. నీటిని పరీక్షించే ఈ ప్రయోగశాలలో పనిచేసే సిబ్బందిని ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ పద్దతిలో చేర్చుకోని ఏళ్ల తరబడి గౌరవ వేతనంతో చాకిరీ చేయించుకుంటుందే తప్ప వీరి ఉద్యోగాలు మాత్రం పర్మినెంట్ చేయడం లేదు. కనీసం నెల నెలా ఇచ్చే గౌరవ వేతనం కూడా నెల వారి ఇవ్వకుండా ఏడాది కాలం నుంచి ప్రభుత్వం ఇవ్వడం లేదని ల్యాబ్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

2 లో..



**వారం రోజుల్లో మూల్యాంకనం పూర్తి అవుతుందంటున్న అధికారులు**
**త్వరగా ఫలితాల విడుదలకు చర్యలు**
**20 రోజులుగా సబ్జెక్టుల వారీగా మూల్యాంకనం**

# కొనసాగుతున్న ఇంటర్ మూల్యాంకనం

నడిగూడెం, ప్రభాతవార్త
ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు మార్చి 15న ప్రారంభమై 29న ముగిశాయి. వృత్తి విద్యా కోర్సుల పరీక్షలు ఏప్రిల్ 1న ముగిశాయి. ఒకవైపు పరీక్షలు జరుగుతుండగానే ఫలితాలు తొందరగా ప్రకటించాలనే ఉద్దేశ్యంతో ఇంటర్ బోర్డు అధికారులు మూల్యాంకనం ప్రారంభించారు. గత 20 రోజులుగా సబ్జెక్టుల వారీగా మూల్యాంకనం కొనసాగుతూనే ఉంది. రాష్ట్రంలో 15 మూల్యాంకన కేంద్రాల్లో జవాబు పత్రాల కరెక్షన్ జరుగుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో నల్లగొండ జిల్లా కేంద్రంలో మూల్యాంకనం మార్చి 24న

2లో..

2 లో..



# విజ్ఞానశాస్త్ర బోధన సృజనాత్మకంగా ఉండేలా.. ప్రత్యేక శిక్షణ

**ఉపాధ్యాయులకు హైదరాబాద్‌లో రెండు రోజుల శిక్షణ**
**20వతేదీ వరకు దరఖాస్తులకు అవకాశం**

ప్రభాతవార్త-నల్లగొండ
విజ్ఞానశాస్త్రం(సైన్స్) బోధన సృజనాత్మకంగా ఉంటేనే విద్యార్థులకు అర్థం కావడంతో పాటు ఎప్పటికీ

# రాష్ట్రంలో రెండు జాతీయ పార్టీలకు నూకలు చెల్లాయి

వివరాలు 2 లో..

**దేశ ప్రజలు కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు**
**పన్నుల పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం**
**తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి**



# రుణమాఫీ, పంటల బీమా హామీలను నెరవేర్చాలి

హుజూర్‌నగర్ ఏప్రిల్ 12
ప్రభాతవార్త
రైతులకు ఒకేసారి రూ.లక్ష రుణమాఫీ, పంటలబీమా పథకం హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని వేపలసింగారంలో ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం (పిఏసియస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం



2లో...

# జీతాలు రాక.. ఇబ్బందులు

(మొదటి పేజీ తరువాయి..)

జీతాలు రావడం లేదని, అధికారుల దృష్టికి తీసుకెళ్తుంటే ముమ్మల్ని చిన్న చూపు చూస్తూ మా సమస్యను పరిష్కరించే నాధులే లేరని, చేస్తే చేయండి లేదంటే మానేయ్ అని అధికారుల నుంచి సమాధానం వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్క సబ్ డివిజన్‌లో 4 సిబ్బంది చొప్పున డివిజన్ స్థాయి కార్యాలయంలో 6 మంది చొప్పున ఇలా రాష్ట్ర వ్యాప్తంగా 75 ప్రయోగశాలలో 320 మంది తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఐదు సబ్ డివిజన్లు సత్తుపల్లి,మధిర, అశ్వారావుపేట, మణుగూరు, భద్రాచలంలో సబ్ డివిజన్‌లో 20 మంది చొప్పున ఖమ్మం , కొత్తగూడెం జిల్లా కేంద్రాలలోని డివిజన్‌లలో 12 మంది చొప్పున మొత్తం ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 32 మంది ల్యాబ్‌లలో పనిచేస్తున్నారు. వీరందరికీ ఏడాది కాలం నుంచి ప్రభుత్వం జీతాలు చెల్లించకుండా ఉండేసరికి అప్పుల పాలై కుటుంబాలు గడవక, పిల్లలతో పస్తులుండాల్సి వస్తుందని సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. నెల నెలా జీతాలు వస్తేనే చేసిన అప్పులు తీరడం లేదు. ఏడాది నుంచి జీతాలు రాకపోతే వారి జీవితాలు ఎలా ఉంటాయో వర్ణణాతీతం.

**రాష్ట్రంలో 360 మందికి రూ. 7.50 కోట్లు బకాయిలు !**

రాష్ట్రంలో మిషన్ భగీరథ పథకం కింద ప్రయోగశాలలో పనిచేస్తున్న 360 తాత్కాలిక మందికి ఏడాది కాలం పాటు 7.50 కోట్ల జీతాల రూపేనా రావాల్సి ఉందని ఇట్టి జీతాలు రాకపోయినప్పటికీ నీటి నాణ్యతా ప్రమాణాలపై నిత్యం నీటిని పరీక్షిస్తూనే జీవితాలు గడుపుతున్నారు. గ్రామాలలోని పాఠశాలలో,అంగన్‌వాడీలు, ఆరోగ్య కేంద్రాలలో నీటి నమూనాలు క్లోరైడ్, సల్ఫేట్, నైట్రేట్, ఐరన్, బాక్టీరియా తదితర పరీక్షలు చేస్తుంటారు. రాష్ట్ర స్థాయిలో ఒక ల్యాబ్, పాత జిల్లా కేంద్రాలలో 9 డివిజన్ స్థాయి కేంద్రాలు పనిచేస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 75 ప్రయోగశాలలో 360 మంది తాత్కాలిక ఉద్యోగులుగా గౌరవ వేతనాలతో పనిచేస్తున్నారు. ల్యాబ్ కెమిస్ట్, మైక్రో బయాలజిస్ట్, హెల్పర్, ఫీల్డ్ అసిస్టెంట్, ల్యాబ్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్‌తో కలిపి మొత్తం ఆరుగురు చొప్పున 10 పాత జిల్లా కేంద్రాలలో ల్యాబ్‌లలో పనిచేస్తున్నారు. మిగిలిన 64 కేంద్రాలలో ల్యాబ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్ల మినహా నలుగురు సిబ్బంది చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 360 మంది తాత్కాలిక బృతిపై విధులు నిర్వహిస్తున్నారు. వీరందరిపై పాత జిల్లా కేంద్రానికి ఒక కన్సల్టెంట్ చొప్పున ఉంటారు. వీరికి ల్యాబ్ అసిస్టెంట్‌కి, మైక్రో బయాలజిస్ట్‌కి నెలకు రూ. 22,500 గౌరవ వేతనం చొప్పున, హెల్పర్‌కు రూ. 15,500 చొప్పున, ఫీల్డ్ అసిస్టెంట్‌కు రూ. 17,500 చొప్పున గౌరవ వేతనం కేటాయించారు. వీరందరికీ ఏడాది నుంచి జీతాలు రాకపోయినప్పటికీ గ్రామాలలో ప్రతి నెల నీటి నమూనాలు మాత్రం సేకరించి రిపోర్ట్ పంపాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 360 మందికి రూ. 7.50 లక్షల మేర ప్రభుత్వం వేతనాలు చెల్లించాల్సి ఉందని అధికారులు ఎవరూ మా బాధలు పట్టించుకోవడం లేదని, ఏడాది నుంచి రావాల్సిన బకాయిలు ఇప్పించాలని ల్యాబ్ సిబ్బంది వేడుకుంటున్నారు.

# కొనసాగుతున్న ఇంటర్మీడియట్ మూల్యాంకనం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రారంభించారు. సాంస్క్రిట్ జవాబు పత్రాల మేల్యాంకనం ముందుగా ప్రారంభమైంది. ఆ తరువాత మార్చి 31న కొన్ని సబ్జెక్టులు, ఏప్రిల్ 4న మరికొన్ని సబ్జెక్టులు, ఏప్రిల్ 6న కొన్ని సబ్జెక్టుల జవాబు పత్రాల మూల్యాంకనం దశల వారీగా ప్రారంభించారు. చివరి విడత మూల్యాంకనం ఈ నెల 9న ప్రారంభమైంది. మరో వారం రోజుల్లో మూల్యాంకనం పూర్తి అవుతుందని అధికారులు అంటున్నారు. లెక్చరర్లు రోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆయా సబ్జెక్టుల జవాబు పత్రాలను మూల్యాంకనం చేస్తున్నారు. మధ్యలో ఒక గంట సేపు భోజన విరామ సమయం. రోజు ఒక్కొక్క లెక్చరర్ 30 జవాబు పత్రాలు మాత్రమే మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. అంతకు మించి జవాబు పత్రాలు ఇవ్వరు. ఇంటర్ బోర్డు నిబంధనల ప్రకారం మూల్యాంకనం పకడ్బందీగా జరిగేలా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. హాజరు కాని లెక్చరర్లకు బోర్డు అధికారులు షోకాజ్ నోటీసులు కూడా జారీ చేశారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో లెక్చరర్లు జవాబు పత్రాలను మూల్యాంకన ం చేసేందుకు హాజరయ్యారు. ఒక్కొక్క జవాబు పత్రం మూల్యాంకన ం చేసినందుకు గాను రూ. 23.66 చెల్లిస్తారు. లెక్చరర్లు రోజూ మూల్యాంకనం చేసిన పేపర్ల వివరాలు అధికారులకు తెలియజేయాలి. ఎగ్జామినర్, చీఫ్ ఎగ్జామినర్, సబ్ జెక్టు ఎక్స్‌పర్ట్, స్క్రుటినైజర్ మూల్యాంకనం చేసిన జవాబు పత్రాలను పరిశీలిస్తారు. అనంతరం జవాబు పత్రాలను, మార్కులను ఇంటర్ బోర్డుకు పంపుతారు. ఆ తరువాత బోర్డులో డీకోడింగ్ చేస్తారు. సిజిజికి డేటాను పంపుతారు. రాష్ట్రంలో 9 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. మే 15లోపు పరీక్షా ఫలితాలను ప్రకటించాలనే యోచనలో అధికారులు ఉన్నారు. ఈ నేపథ్యంలోనే జవాబు పత్రాల మూల్యాంకనం వేగవంతం చేశారు. జిల్లా స్థాయిలో అధికారులు కూడా ఎప్పటికప్పుడు మూల్యాంకన ప్రక్రియను తనిఖీ చేస్తూ పలు సూచనలిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది ఆన్‌లైన్ మూల్యాంకనం నిర్వహించాలని ఇంటర్ బోర్డు కమీషనర్ ప్రణాళిక రూపొందించారు. టెండర్లను కూడా పిలిచారు. కానీ సమయం తక్కువగా ఉండడంతో ఆన్‌లైన్ మూల్యాంకనానికి బ్రేక్ పడింది. వచ్చే విద్యా సంవత్సరం ఆన్‌లైన్ మూల్యాంకనం ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. మే నెల 15లోపు ఇంటర్ ఫలితాలను విడుదల చేసి ఫెయిలైన విద్యార్థులకు తిరిగి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఫెయిలైన విద్యార్థులు తిరిగి పరీక్ష రాసేందుకు ఫీజు చెల్లింపు, పరీక్షల నిర్వహణ షెడ్యూలు ప్రకటిస్తారు. వేసవి సెలవుల అనంతరం జూన్ 1 నుండి తిరిగి జూనియర్ కళాశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ లోపే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో మూల్యాంకనం త్వరగా పూర్తిగావించి ఫలితాలను ప్రకటించే దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ విద్యా సంవత్సరం ఎలాంటి అవాంతరాలు చోటుచేసుకోకుండా ఆఫ్‌లైన్ క్లాసులు నిర్వహించిన నేపథ్యంలో ఆశించిన ఫలితాలు వస్తాయని ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు అభిప్రాయపడుతున్నారు.

# తెలంగాణలో రెండు జాతీయ పార్టీలకు నూకలు చెల్లాయి

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

టోల్ ట్యాక్సుల పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తుందని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన అధికారక కార్యక్రమమా లేక పార్టీ పర్యటనో అర్థం కావడం లేదన్నారు. ప్రధానమంత్రి ప్రసంగం తెలంగాణ సమాజాన్ని నిరుత్సాహపరిచిందన్నారు. టోల్ ట్యాక్సుల పేరుతో కేంద్ర ప్రభుత్వం రూ. 40 వేల కోట్లు వసూలు చేసిందన్నారు. ఒక్క తెలంగాణ రాష్ట్రం నుండే రూ. 1400 కోట్లు టోల్ ట్యాక్సు వసూలు చేయడం శోచనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 14 కొత్త జాతీయ రహదారుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. నల్లగొ ండ, దేవరకొండ, డిండి, నాగర్‌కర్నూలుకు జాతీయ రహదారి కావాలని కేంద్ర మంత్రికి లేఖ రాసినా ఇప్పటి వరకు దానికి సమాధానం లేదని విమర్శించారు. 1998–99 అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలోనే నల్లగొండ – మాచర్ల రైల్వేలైన్ మంజూరైందని, అని ్న సర్వేలు కూడా పూర్తి అయ్యాయన్నారు. నరేంద్ర మోదీ ప్రధాని అయిన తరువాత ఆ ప్రాజెక్టును రద్దు చేశారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఏమి లబ్ధి చేకూర్చిందో తెలపాలన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని కెసిఆర్ బహిరంగంగా వ్యతిరేకిస్తున్నందునే ఆయనపై, ఆయన కుటుంబ సభ్యులపై



కక్షపూరితంగా బిజెపి నాయకులు ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి చెందిన రెండు జాతీయ పార్టీల అధ్యక్షులు అక్కరకు రాని ఆరోపణలు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో రెండు జాతీయ పార్టీలకు నూకలు చెల్లాయన్నారు. దేశ ప్రజలంతా కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, అంతర్జాతీయ సంస్థలన్నీ హైదరాబాద్ వైపు చూస్తున్నాయన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అన్నారు. గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలు కేంద్రం ఇవ్వకుండా తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటుందన్నారు. ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కడానికే ఈడీ, ఐటీ దాడులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర గవర్నర్ తీరు అభివృద్ధిని అడ్డుకునే విధంగా ఉందనిన, గవర్నర్ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందన్నారు. గవర్నర్ అభివృద్ధి నిరోధకులుగా మారారన్నారు. మున్సిపల్ చట్టసవరణ బిల్లును గవర్నర్ ఉద్దేశ్యపూర్వకంగా ఆపినట్లు కనిపిస్తుందన్నారు. అవిశ్వాసాలు పెరగాలి, పట్టణాల అభివృద్ధి ఆగాలి అనేది ఆమె ఉద్దేశ్యంగా ఉన్నట్లు అనిపిస్తుందన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ బిడ్డింగ్‌లో పాల్గొనడం వెనుక ముఖ్యమంత్రి గొప్ప ఉద్దేశ్యంతో ఉన్నారని, ప్రభుత్వ ఆస్తులు ప్రైవేట్‌పరం కావద్దనేది ఆయన ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

# విజ్ఞానశాస్త్ర బోధన సృజనాత్మకంగా ఉండేలా ప్రత్యేక శిక్షణ

(మొదటి పేజీ తరువాయి..)

గుర్తుండిపోతుంది. ఇందుకు ఉపాధ్యాయుడు నిత్యవిద్యార్థిగా ఎప్పటికప్పుడు కొత్త విషయాలు నేర్చుకుంటూ తనను తాను నవీకరించుకోవాలి. ఈదిశగా ఉపాధ్యాయులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా 'విజ్ఞాన దర్శిని' సంస్థ, విద్యాశాఖతో కలిసి పనిచేస్తుంది. చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయులు సైన్స్‌ను ఉపన్యాస పద్దతిలో మొక్కుబడిగా బోధిస్తుండటంతో విద్యార్థులు ఆసక్తి చూపలేకపోతున్నారు. సైన్స్‌పై విద్యార్థుల్లో భయం పోగొట్టి వారిలో ఆసక్తిని రేపి, భావిశాస్త్రవేత్తలుగా ఎదిగేలా చేయాలంటే బోధన ప్రయోగాత్మకంగా, ఆసక్తికరంగా మారాలి. ఇందుకోసం 'సైన్ అందరిది.. సైన్స్ అందరికీ' అనే నినాదంతో విజ్ఞాన సమాజ నిర్మాణమే లక్ష్యంగా కృషిచేస్తున్న విజ్ఞాన దర్శిని సంస్థ ఏటా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తోంది. ఈసారి ఏప్రిల్ 29, 30 తేదీల్లో హైదారాబాద్‌లో శిక్షణ ఇవ్వనుంది. ఇందుకు ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఆసక్తి ఉన్నవారంతా ప్రధానోపాధ్యాయులను సంప్రదించి గూగుల్ ఫామ్ ద్వారా ఈనెల 20వ తేదీలోగా తమ వివరాలను నమోదుచేసుకోవాల్సి ఉంటుంది.

**ఆసక్తి ఉన్నవారంతే అర్హులే..**

శిక్షణకు సైన్స్ ఉపాధ్యాయులే అర్హులనే నిబంధన లేదు. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారెవరైనా పాల్గొనవచ్చు. మహిళా ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక వసతి కూడా ఏర్పాటు చేస్తారు. రెండు రోజుల పాటు ఉదయం 9నుంచి రాత్రి 8గంటల వరకు గురుకుల విధానంలో నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో విధిగా పాల్గొనాల్సి ఉంటుంది. శిక్షణకు పేర్లు నమోదు చేసుకున్న ఉపాధ్యాయులకు 'విజ్ఞాన దర్శిని' ప్రతినిధులు వాట్సాప్ ద్వారా శిక్షణ ఏర్పాటు చేసిన కేంద్రం వివరాలను పంపిస్తారు.

# పాజిటివ్ దృక్పథం అలవడాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఉన్నత శిఖరాలను అధిరోహించడం సులభ తరమౌతుందని ఆయన యువతకు ఉద్బోదించారు. ఎస్‌సీ స్టడీ సర్కిల్ లో గ్రూప్ 2,3,4 లలో శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతకు ఆయన బుధవారం స్టడీ మెటీరియల్స్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు కన్న కలల సాకారానికై విద్యార్థి యువత ఎప్పుడూ సాధన చేస్తునే ఉండాలని విద్యార్థి యువతకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్ట కిషోర్‌కుమార్, ఎమ్మార్‌పిఎస్ రాష్ట్ర నాయకులు చిన శ్రీరాములు, డీఎస్‌సీడీ దయానంద రాణి, స్టడీ సెంటర్ ఇంచార్జి చిట్టిపాక శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ, పంటల బీమా హామీలను నెరవేర్చాలి

(మొదటి పేజీ తరువాయి..)

కొనుగోలుకేంద్రాన్ని ఉత్తమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 ఎకరాలపై బడి భూమి ఉన్న రైతులకు బిఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుబంధు బకాయిలు చెల్లించకపోవడం విచారకరమన్నారు. తెలంగాణ రైతాంగానికి ఎరువులు ఉచితంగా ఇస్తామన్న హామీని కెసిఆర్ మరిచిపోయారన్నారు. 2022 నాటికి రైతులు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పదే పదే హామీలు ఇచ్చినా నెరవేరలేదన్నారు. ఈ కార్యక్రమంలో పిపిసియస్ చైర్మన్ రాధాకృష్ణారావు, సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి, ఎంపిటిసి ముడెం గోపిరెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, చక్కెర వీరారెడ్డి, డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

మోసపూరిత ఆన్‌లైన్ యాప్‌లలో అధిక వడ్డీ ఆశ చూపి పెట్టుబడికి రెట్టింపు సొమ్ము వస్తాయని అనేక మంది అమాయకులను మోసం చేస్తున్న కేసులు ఈ మధ్యకాలంలో చాలా నమోదు అవుతున్నాయని జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు రోజు రోజుకు పెరుగుతున్న టెక్నాలజిని ఆసరా చేసుకుని అమాయక ప్రజలను అధిక వడ్డీ ఆశ చూపెట్టి పెట్టుబడి కంటే అధిక డబ్బులు వస్తాయని మోసం చేస్తున్నారన్నారు. జిల్లా ప్రజలు ఇలాంటి ఆన్‌లైన్ యాప్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింకులు, మెసేజ్‌లు క్లిక్ చేయకూడదని, నకిలీ వెబ్‌సైట్ల ద్వారా అమాయకులను నమ్మించి వారి వద్ద నుండి డబ్బులు లాగేస్తున్నారన్నారు. అంతే కాకుండా వైద్య సహాయం, పేరు పొందిన కంపెనీలలో ఉద్యోగాల పేరుతో సులభంగా నమ్మే మోసాలను ఎంచుకుని మోసాల చేస్తున్నారన్నారు. ఎవరైనా ఇలాంటి మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని లేని యెడల హెల్ప్‌లైన్ నెంబర్ 1930 లేదా 155260కు కాల్ చేసి తెలియజేయాలన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సోషల్ మీడియా వేదికగా ఎవరికీ బ్యాంకు యొక్క ఖాతా, ఏటీఎం కార్డు వివరాలు, ఓటీపీలు తెలియజేయకూడదన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యం

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అన్ని విధాల అభివృద్ధికి కృషి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ మూడోసారి విజయం సాధించడం తథ్యమని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు అన్నారు. బుధవారం మండలంలోని సుంకెనపల్లి, గుండ్రాంపల్లి, ఏపూరు, వెలిమినేడు, పేరేపల్లి, బొంగోనిచెర్వు, పిట్టంపల్లి, చిన్నకాపర్తి, పెద్దకాపర్తి, ఆరెగూడెం బోయగుబ్బ గ్రామాల పార్టీ శ్రేణులతో కలిసి వెలిమినేడు గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి బడుగుల లింగయ్యయాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు దేశవ్యాప్తంగా ఆదరణ లభిస్తుందన్నారు. దీనిని జీర్ణించుకోలేని బిజెపి, కాంగ్రెస్‌లు కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా మూడోసారి బిజెపి విజయం ఖాయమని జోస్యం చెప్పారు. అనేక సంక్షేమ పథకాలతో పాటు స్వంత స్థలం ఉన్న పేదలకు గృహలక్ష్మి పథకం కింద రూ. 3 లక్షలు ఇచ్చే కార్యక్రమం ప్రభుత్వం చేపడుతుందన్నారు. అనంతరం ఎమెమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను, పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్టీ కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కెసిఆర్‌ను ఎదుర్కొనే సత్తా లేక ఆయన బిడ్డ, ఎమ్మెల్సీ కవితపై అర్థం లేని ఆరోపణలతో బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. కేంద్రం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నా కూడా తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో దూసుకెళ్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో లబ్ది జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ విజయం సాధించి మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు కేవలం ఉనికి కోసం కుట్రలు, కుతంత్రాలు పన్నుతూ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నాయని, వాటిని ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాల్సిన భాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్, జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, కల్లూరి మల్లారెడ్డి, కొలను సతీష్‌గౌడ్, చెరుకుపల్లి శశిరేఖ, మహేష్, తుమ్మల నాగరాజురెడ్డి, శివశంకర్, మధుసూదన్, భీష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నర్సింహ, అరుణ్, రామకృష్ణారెడ్డి, నరేందర్, ఎంపి టిసిలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోని జాతీయ రహదారిపై బుధవారం చోటుచేసుకుంది. పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన రైతు ఏదుళ్ల శేఖర్‌రెడ్డి(55) బుధవారం గాంధీ గుడి సమీపంలో ఉన్న తన వ్యవసాయ పొలానికి వెళ్లి తిరిగి ద్విచక్రవాహనంపై ఇంటికి వస్తున్న క్రమంలో విజయవాడ నుండి హైద్రాబాద్ వైపు వెళ్తున్న టీఎస్ 10 ఈకే 0766 నెంబర్ గల కారు వెనుక నుండి ఢీకొట్టింది. దీంతో ద్విచక్రవాహనంపై ఉన్న రైతు శేఖర్‌రెడ్డి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.

## బీసీల సంక్షేమానికి బిజెపి కృషి

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



చిట్యాల మండలం ఎలికట్టె గ్రామంలో బిజెపి ఓబీసీ మండల కోఆర్డినేటర్ గుండెబోయిన నర్సింహ ఆధ్వర్యంలో పల్లె పల్లెకు ఓబీసీ ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. బీసీలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలుపుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు భానుప్రకాష్, బిజెపి జిల్లా కార్యదర్శి వేదాంతం గోపినాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు, నకిరేకల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పుల్కారం శంకర్ ముదిరాజ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఓబీసీలకు తెలంగాణ ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాన్ని తెలుపుతూ బీజెపి ప్రభుత్వం ఓబీసీలకు అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పీక వెంకన్న, సీనియర్ నాయకులు మైల సత్తయ్య, మర్రి హరీష్‌రెడ్డి, కాటం సందీప్ యాదవ్, మోర సురేష్, కొలనుకొండ మదన్‌మోహన్, ఉయ్యాల మధు, ఒరుగంటి నవీన్, కొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన గుండ్లపల్లి రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహగౌడ్ బుధవారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేలు నగదును దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సాయంగా అందజేశారు. నివాళులర్పించిన వారిలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కాటం సత్తయ్య, నాయకులు అంశాల సత్యనారాయణ, దేశబోయిన మల్లేష్, కూరాకుల సురేష్, గోలి మహేష్, చెరుకు నాగరాజు, కంచుకొమ్ముల శివ, వీరమళ్ల మల్లేష్, కంచుకొమ్ముల కృష్ణయ్య, తాటికొండ సైదులు, బత్తుల లింగస్వామి, అంశాల శ్రవణ్, రూపని అజిత్, బైకాని స్వామి, నీల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమబద్ధీకరించాలని వినతిపత్రం అందజేత

*చిట్యాల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్ కాలాన్ని పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తమ సర్వీస్‌ను క్రమబద్ధీకరణ చేయాలని ఈ కాలాన్ని సర్వీస్‌గా పరిగణిస్తూ ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవో లాజర్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి పనులను విజయవంతంగా నిర్వహించడంలో, అదే విధంగా తాజాగా కేంద్రం ప్రకటించిన జాతీయ స్థాయి పంచాయితీ అవార్డులలో తెలంగాణ రాష్ట్రానికి 8 అవార్డులు దక్కడానికి కారణం కేవలం పంచాయితీ కార్యదర్శుల కృషి మాత్రమేనన్నారు. రెండు వారాల సమయంలో జేపీఎస్‌ల క్రమబద్ధీకరణ చేయని యెడల ఈ నెల 28 నుండి సమ్మెకు వెళ్తామని పంచాయితీ కార్యదర్శులు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో పద్మ, అన్ని గ్రామపంచాయితీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతులందరూ సంఘటితంగా ఉద్యమించాలి

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



రైతు సమస్యల పరిష్కారం కోసం రైతులందరూ సంఘటితంగా ఉద్యమించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నర్సింహ అన్నారు. అఖిల భారత కిసాన్ సభ(రైతు సంఘం) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఆరెగూడెంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు లడే రాములు ఆధ్వర్యంలో బుధవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డి అంజయ్య, లడే శ్రీను, జూంబ నర్సింహ, శ్రీను, వెంకన్న, మారయ్య, లింగయ్య, దొడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు

*కట్టంగూర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*




రైతులు పండించిన ధాన్యాన్ని కచ్చితంగా మద్దతు ధరకు కొనుగోలు చేసే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కట్టంగూర్ సింగిల్‌విండో చైర్మన్ నూక సైదులు కోరారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో పిఎసిఎస్, ఐకెపిల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టి, తాలు లేకుండా శుభ్రం చేయాలని సూచించారు. బుధవారం ఐటిపాముల, కట్టంగూర్, కలిమెర, ఈదులూరు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఈఓ బండా మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు జయప్రదం చేయాలి

*చిట్యాల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



అంబేద్కర్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని బిఎస్పీ చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పోస్టర్లను ఆవిష్కరించారు. మండలంలో జరిగే అంబేద్కర్ 131వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మేడి రాజు, మండల నాయకులు గ్యార శేఖర్, బాకి శంకర్‌ప్రసాద్, మేడి కార్తీక్, వినయ్, మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE HONONOURBLE DEBTS RECOVERY TRIBUNAL -II**
1st Floor, Triveni Complex, Abids, Hyderabad

**O.A. No. 350 of 2022**

Between
HDFC Bank Ltd., ...Applicant
AND
Kadari Srisailam And Anr ...Defendant

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
1. **Mr. Kadari Srisailam,** S/o. Kadari Jangaiah, A/a. 28 Years, Occ: Business, H. No. 3-71/1, Vailapalle, Narayanapuram, Nalgonda - 508253.
2. **Mr. Kadari Jangaiah,** S/o. Kadari, H. No. 3-71/1, Vailapalle, Narayanapuram, Nalgonda - 508253. ...Defendants

Please take the Summons in the above **O. A. No. 350 of 2022** filed by the Applicant for Recovery of money of **Rs. 26,46,387.50/- (Rupees Twenty Six Lakhs Forty Six Thousand Three Hundred Eighty Seven And Fifty Paise Only)** against you Defendants. The Hon'ble Tribunal ordered summons to you Defendant No. 1 by way of paper publication in **"Vartha" Telugu,** Nalgonda District Edition Daily Newspaper and posted the matter to **08-05-2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;

i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You Defendant No. 1 are hereby required to show cause on **08-05-2023 at 10.30 a.m** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this **3rd Day of April, 2023.**

(By order of the Court)
**Registrar**
**Debts Recovery Tribunal - II**
**Hyderabad**

# సింగిల్‌విండో కార్యాలయానికి తాళం వేసిన రైతులు



**నడిగూడెం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

దీర్ఘకాలిక రుణాలు మంజూరైనప్పటికీ ఇవ్వకుండా చైర్మన్, సీఈవో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ మండలంలోని తెల్లబెల్లి సింగిల్‌విండోలో సభ్యులైన పలువురు రైతులు బుధవారం సొసైటీ కార్యాలయానికి తాళం వేశారు. రెండవ విడతగా 23 మంది సొసైటీ సభ్యులకు దీర్ఘకాలిక రుణాల్లో భాగంగా డెయిరీ లోన్లు మంజూరయ్యాయి. 20 మందికి మాత్రమే రుణాలకు సంబంధించి చెక్కులు అందజేసి ముగ్గురు సభ్యులను ఇబ్బందులు పెడుతున్నారని బడేటి లింగమ్మ, వీరబోయిన నాగమణి, బుర్రా సతీష్ ఆరోపించారు. పలుమార్లు చైర్మన్, సీఈవో దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందించకపోవడంతో ఆగ్రహానికి గురైన ముగ్గురు సభ్యులు పరపతి సహకార సంఘ కార్యాలయానికి తాళం వేశారు. మంజూరైన రుణాలు ఎందుకు నిలిపివేశారని ప్రశ్నించినప్పటికీ సరైన సమాధానం ఇవ్వకుండా దాటవేస్తున్నారని వారు ఆరోపించారు. తెల్లబెల్లి సింగిల్‌విండో పరిధిలో వాయిలసింగారం, తెల్లబెల్లి గ్రామాలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం సభ్యులకు రుణాలు మంజూరు చేస్తుంటారు. ఈ క్రమంలోనే 23 మందికి రుణాలు మంజూరు కాగా 20 మందికి చెక్కులు అందజేసి ముగ్గురికి నిలిపివేయడంతో వారు ఆందోళన చేపట్టారు. కార్యాలయానికి తాళం వేశారు. జిల్లా సహకార సంఘం అధికారికి కూడా విన్నవించినట్లు వారు తెలిపారు. ఈ విషయమై తెల్లబెల్లి పీఏసీఎస్ సీఈవో ప్రభాకర్‌రావు వివరణ ఇచ్చారు. కార్యాలయానికి తాళం వేసిన ముగ్గురు సభ్యులకు సంబంధించిన బంధువులు డైరెక్టర్లుగా ఉన్నారన్నారు. వారు మినిట్స్ బుక్‌లో సంతకాలు చేయకపోవడంతో రుణాలు ఇవ్వకుండా నిలిపివేసినట్లు ప్రభాకర్‌రావు తెలిపారు. ఈ విషయం డీసీవో, సింగిల్‌విండో చైర్మన్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు.

## బిజెపితోనే యువత భవిష్యత్

**మునగాల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



బిజెపితోనే యువతరానికి భవిష్యత్ ఉంటుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన గాయం రాజశేఖరరెడ్డి బిజెపి జిల్లా ఐటి సెల్ కోకన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించారు. బిజెపి మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్ సమక్షంలో బిజెపి కార్యాలయంలో నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా భాగ్యరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిని సోషల్ మీడియాలో ఎండగట్టాలన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని యువతను మోసం చేశారని గుర్తు చేశారు. కొలువులు రావాలంటే బిఆర్ఎస్ పోవాలి, బిజెపి అధికారంలోకి రావాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్ అన్నారు. సోషల్ మీడియా విస్తృతంగా మారినందున పార్టీ బలోపేతం కోసం కష్టపడి పనిచేయాలని కృష్ణప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పత్తిపాటి విజయ్, ఐటి సెల్ స్ట్రాటజిస్టు రణబోతు గోపిరెడ్డి, స్థానిక బిజెపి, బిజెవైఎం నాయకులు, అన్ని మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

## కాపుగల్లులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కోదాడ రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



మండల పరిధిలోని కాపుగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ నంబూరి సూర్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో స ంఘ డైరెక్టర్లు నల్లూరి రమేష్, గుండెబోయిన వీరబాబు, ముత్తవరపు వీరయ్య, సులోచన, బాలెబోయిన వెంకటేశ్వర్లు, మార్తి లక్ష్మీనర్సయ్య, జిల్లా వెంకటేశ్వర్లు, రైతులు ఎజెండ్ల రామకోటేశ్వరరావు, చల్లా ముత్తయ్య, మీగడ ఉపేందర్‌రావు, గంట నాగేశ్వరరావు, కర్లపూడి వీరబాబు, యలగాల ఉపేందర్‌రావు, వీరబాబు, సీఈవో జానిమియా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి అధిక సంఖ్యలో తరలిరావాలి

**కోదాడ టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



ఈ నెల 16న కోదాడ పట్టణంలో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి పట్టణంలోని పండ్ల వ్యాపారస్తులు అందరూ కుటుంబ సభ్యులతో తరలిరావాలని ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్‌కెవి జిల్లా ప్రధాన కార్యదర్శి నయీం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వీధి వ్యాపారస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో, మైనార్టీ కార్పోరేషన్ ద్వారా రుణాలు ఇచ్చే విధంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సహకరిస్తానని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనానికి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షురాలు సలీమా, పిట్టల భాగ్యమ్మ, రజియాబాబు, బషీర్, శేషు, ఉమర్‌మియా తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే పేద వాడి సొంతింటి కల సాకారం

**మునగాల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



తెలంగాణ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ ఆధ్వర్యంలో పేదవారి స్వంతింటి కల నెరవేరిందని ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని కోదండరామాపురం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను ఆయన ప్రారంభించి లబ్ధిదారులకు పట్టాలు అందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయలేకపోయిన పనులను తెలంగాణ ప్రభుత్వంలోనే సాధ్యమయ్యాయన్నారు. పేద వారి స్వంత ఇంటి కల నెరవేరినందుకు కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాన్ని ఎప్పుడూ మర్చిపోలేరన్నారు. లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ముందుగా మండల పరిధిలోని నేలమర్రి, బరాఖత్‌గూడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఇదిలా ఉంటే గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు దేవరకొండ రమేష్, కొప్పుల వీరమ్మ, జీడయ్య, కేశగాని వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, సుంకర అజయ్‌కుమార్, సుంకి రామకృష్ణారెడ్డి, తహసీల్దార్ జవహర్, పీఏసీఎస్ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, వల్లపురెడ్డి రాంరెడ్డి, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మునగాల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



అఖిల భారత రైతు సంఘం 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం మండల పరిధిలోని జగన్నాధపురంలో నిర్వహించారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌కె సైదా సంఘ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని రానున్న ఎన్నికల్లో రైతులు బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. రైతు వ్యతిరేక కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టే విధానాన్ని మానుకోవాలన్నారు. స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. కనీస మద్దతు ధర చట్టాన్ని తీసుకురావాలన్నారు. ఏక కాలంలో రుణమాఫీ చేయాలని, రుణ విమోచన చట్టానికై పోరాడాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన రైతులకు నెలకు రూ. 5 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. తక్షణమే ఐకెపి సెంటర్ల ద్వారా రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు వీరబోయిన వెంకన్న, గ్రామ రైతు సంఘం అధ్యక్షుడు నీలారపు కొమురయ్య, కార్యదర్శి భూతం మోహన్‌బాబు, సింగిల్‌విండో డైరెక్టర్ వెంపటి వీరబ్రహ్మం, ఎస్‌కె ఖాజాబీ, భూతం వెంకన్న, వెంపటి వీరబాబు, కొల్లు నాగేశ్వరరావు, బొల్లం పుల్లయ్య, గద్ద గోవిందరాజు, ఎస్‌కె నభీసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ చేయాలని వినతి

**అనంతగిరి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



జూనియర్ పంచాయితీ కార్యదర్శుల నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్ పూర్తి అయిన సందర్భంగా బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయ, ఎంపీవో జగదీష్‌తో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ గురించి వినతిపత్రాన్ని అందజేశారు.

## వేతనాలు చెల్లించాలని డిమాండ్

**నడిగూడెం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక కూలీల వేతనాలను సకాలంలో చెల్లించాలని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా పనులు చేస్తున్న ఉపాధి కూలీలను కలిసి సమస్యలను తెలుసుకున్నారు. ఎండ వేడిమికి కూలీలు ఇబ్బందులు పడుతున్నందున సౌకర్యాలు కల్పించాలన్నారు. తాగు నీరు, టెంట్ సౌకర్యం కల్పించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని కోరారు. వేతనాలు సకాలంలో చెల్లించి ఇబ్బందులు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దున్నా లింగయ్య, కిషోర్, రామిరెడ్డి, లక్ష్మయ్య, గురవయ్య, నాగమణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మమ్మ మృతి బాధాకరం

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన పార్‌బాయిల్డ్ రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షుడు సముద్రాల వెంకన్న మాతృమూర్తి సముద్రాల లక్ష్మమ్మ మృతి బాధాకరమని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, దేవరకొండ ఎంఎల్ఏ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం లక్ష్మమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈకార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ ఛైర్మన్ ఆల్లంపల్లి నర్సింహ, జడ్‌పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ గంధం సురేష్, నేనావత్ రాంబాబు నాయక్, మాద్గుల యాదగిరి, పద్మ దేవేందర్ నాయక్, వస్కుల కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త




చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆలయ కమిటీ ఛైర్మన్ నాయిని మాధవరెడ్డి అన్నారు. బుధవారం ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సీతారామచంద్రమౌళీశ్వర దేవాలయం ముందు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రయాణీకులు, భక్తులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు రమావత్ రాణిరాజునాయక్, జగన్ నాయక్, మంగ్యా నాయక్, శివగౌడ్, సాంబశివగౌడ్, పవన్‌కుమార్, కుంభం యాదగిరి, ఎండి ఖదీర్, సేవానాయక్, అంజి సతీష్ పాల్గొన్నారు.

## నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చిన్న అడిశర్లపల్లి వద్ద ఏర్పాటు చేయనున్నట్లు పిఎసిఎస్ ఛైర్మన్ డా.దూదిపాల వేణురెడ్డి బుధవారం పేర్కొన్నారు. చిన్నఅడిశర్లపల్లి సమీపంలో రైసు మిల్లు సమీపంలో ఉదయం 9గం.లకు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి ఎంఎల్ఎ రమావత్ రాజేంద్ర కుమార్ వస్తున్నారు. రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి సహకారంతో బోరు మంజూరు

కట్టంగూర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



మండలంలోని పామనగుండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని గీత కార్మిక సంఘానికి చెందిన భూమిలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో ఏర్పాటుచేయనున్న బోరును మంగళవారం స్థానిక సర్పంచి వడ్డె సైదిరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేస్తున్న కృషి ఎంతో గొప్పదన్నారు. ఈసందర్భంగా పలువురు గీత కార్మిక సంఘం నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచి చెరుకు నర్సింహ, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు గుండాల శ్రీను, గౌడ సంఘం నాయకులు నూకల చంద్రయ్య, కొప్పు రాములు, గుండాల కృష్ణయ్య, పల్లె శేఖర్‌లు పాల్గొన్నారు.

# మహిళా సమ్మాన్‌తో చేయూత

గరిడేపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



మహిళా సమ్మాన్ సేవింగ్ పథకంతో మహిళలకు చేయూత అందుతుందని హుజూర్‌నగర్ పోస్టల్ సబ్‌డివిజన్ ఇన్‌స్పెక్టర్ జి.సందీప్, సూర్యాపేట ఈస్ట్ సబ్‌డివిజన్ ఇన్‌స్పెక్టర్ జి.సురేష్‌లు తెలిపారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో ఉప తపాలా కార్యాలయంలో గ్రామీణ పోస్టల్ ఉద్యోగులకు మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్స్ పై బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వారా నూతనంగా ప్రవేశపెట్టిన మహిళా సమ్మాన్ సేవింగ్ పథకంతో మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈపథకం ద్వారా మహిళలు వెయ్యి రూపాయల నుంచి రెండు లక్షల వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసుకోవచ్చున్నారు. అప్పుడే పుట్టిన బాలికల నుంచి వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి మహిళ ఈపథకంలో చేరవచ్చని తెలిపారు. ప్రతి ఎస్‌వో నుంచి 200 ఖాతాలు, బివోల నుంచి 50 ఖాతాలను ప్రారంభించాలని సంకల్పించినట్లు తెలిపారు. గ్రామాల్లో ఈపథకంపై ర్యాలీలు నిర్వహించి గడప గడ పకు వెళ్లి మహిళలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సబ్‌పోస్టు మాస్టర్ దరావతు చందులాల్, మెయిల్ వర్సర్లు కోటయ్య, మతిన్, సు ధీర్, బాబు, వేణు, అప్పయ్య, అశోక్, నర్సింహారెడ్డి, ఆంజనేయులు, బిపిఎంలు చంద్రయ్య, బలరాం, అంజి, ప్రియాంక, శ్రీలేఖ, శిరీష, రాంబాబు, రాము, ఎబిపిఎంలు పుల్లయ్య, బాషా, వెంకటాచారి, శ్రీనునాయక్, సైదులు, సంజీవ, సతీష్, సైదులు, ప్రవీణ్, సంధ్య, డాక్ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి - ఎంపిపి

గరిడేపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని రా యినిగూడెం సహకార సంఘం ఆధ్వర్యంలో కీతవారిగూడెం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్ సంఘం ఛైర్మన్ ముప్పారపు రామయ్యతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండ వరి ధాన్యం అమ్ముకునేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యతప్రమాణాలు పాటించి రైతులు వరి ధాన్యాన్ని కేం ద్రాలకు తీ సుకురావాలని కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ రామనాథం, డైరక్టర్లు ఎరబోలు పుల్లారెడ్డి, జుట్టుకొండ సత్యనారాయణ, మంగళగిరి కృష్ణ, బానోతు సైదులు, చనగాని సాంబయ్య, వీరస్వామి, సుకన్య, వెంకటేశ్వర్లు, దాసరి నర్సమ్మ, కడప రజిత, పోటు నాగేశ్వరరావు, సిఇవో కాసర్లవుల లక్ష్మయ్య, సంఘం సిబ్బంది, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచారం హక్కుపై అవగాహన సదుస్సు

గరిడేపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 141వ జయంతి సందర్భంగా ఈనెల 14న మండల కేంద్రమైన గరిడేపల్లిలో సమాచారహక్కు చట్టంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు ఆర్టీఐ సమాచార హక్కు చట్టం 2005 ప్రచార కార్యకర్త బరిగెల విజయ్‌కుమార్ తెలిపారు. గరిడేపల్లిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు సమాచార హక్కు చట్టం కార్యకర్తల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముత్తు ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో గరిడేపల్లిలో ఈసదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గరిడేపల్లిలోని కల్మల్‌చెర్వు మెయిన్‌రోడ్డు కూడలిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సదస్సు జరుగుతుందన్నారు. ఈసదస్సులో మండలంలోని చైతన్యవంతమైన యువతీయువకులు, విద్యావంతులు, రాజకీయనాయకులు, ఉద్యోగులు, మేధావులు,పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

అడవిదేవులపల్లి ఏప్రిల్ 12 ప్రభాతవార్త



రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపిపి బాలాజీనాయక్ కోరారు. బుధవారంమండలపరిధిలోని ముల్కచర్ల, గోనియాతండా గ్రామపంచాయితీలలో నూతన యాసంగి వరిధాన్యం కొనుగోలుకేంద్రాలను జడ్‌పిటిసి కుర్ర సేవ్యతో కలిసి ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి బాలాజీనాయక్ మాట్లాడుతూ ఐకెపి ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలకు వరిధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలనిరైతులకు సూచించారు. రైతుల ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంఆర్‌వో రఘు, ఎంపిడివో షరీఫ్, సర్పంచ్ పెరుమాళ్ల శ్రీను, ఉపసర్పంచ్ దైద వెంకయ్య, బిఆర్ఎస్ పార్టీ మండలప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, మెగావత్ సుమన్, ఆయా గ్రామాల కార్యదర్శులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త బోగ పద్మయ్య మృతి చెందగా, ఆయన కుటుంబానికి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో సమకూర్చిన రూ.10 వేలను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్ బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు దొడ్డి లింగస్వామి, కార్యదర్శి జంగయ్య, వార్డు సభ్యులు నీల అలివేలు, నీల శేఖర్, సింగిల్‌విండో డైరెక్టర్ దొడ్డి శ్రీశైలం, దొడ్డి మల్లేశం, భగవంతరెడ్డి, లక్ష్మారెడ్డి, నరహరి, బీరప్ప, బర్మ మల్లేశం, అంతటి జంగయ్య తదితరులున్నారు.

## సమన్వయంతో పనిచేయాలి

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త




ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎంపిడిఓ బాలరాజిరెడ్డి అన్నారు. బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవిలో గ్రామాల్లో నీటిఎద్దడి రాకుండా చూడాలని అన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఎండలు తీవ్రంగా ఉండటంతో త్వరలో ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద, ఉపాధి హామీ పనులవద్ద మంచినీటి, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. దీంతోపాటు మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని వాటిపై దృష్టిపెట్టాలని అధికారులకు తెలిపారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ డిఈ శైలజ హాజరు కాకపోవడంపై మండిపడ్డారు. ఇలాగే జరిగితే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ సరళ, కో ఆప్షన్ మెంబర్ ఎంఎ సిరాజ్‌ఖాన్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

*కనగల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*

నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గురువారం మండలంలో పర్యటించనున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్య గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని చర్ల గౌరారం, ధర్వేశిపురం, పర్వతగిరి, లచ్చుగూడెం, తుర్కపల్లి, ఎం.గౌరారం, కనగల్, తిమ్మన్నగూడెం, ఎస్. లింగోటం, చెట్ల చెన్నారం, తేలకంటిగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, ముఖ్య నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నూతన సీఐను ఆశీర్వదించిన విష్ణుబొట్ల హరిప్రసాద్ శర్మ

*కోదాడ రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



కోదాడ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా మునగాల నుండి బదిలీపై వచ్చిన ఆంజనేయులు బుధవారం కార్యాలయంలో భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో సీఐ ఆంజనేయులుకు త్రిశక్తి శాంభవి పీఠం అధిపతి, దేవీ ఉపాసకులు, పట్టణ ప్రముఖ వేదపండితులు విష్ణుబొట్ల హరిప్రసాద్‌శర్మ వేద మంత్రోచ్ఛరణలతో దుర్గామాత అమ్మవారి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపిన పసుపు, కుంకుమ, శాలువా, పూలదండలతో వేద ఆశీర్వచనాలు అందించి దీవించారు. దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు వారికి ఎల్లవేళలా ఉండాలని ఆశీర ్వదించారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*కట్టంగూర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పామన్‌గుండ్లలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ కంటిచూపు సమస్యతో బాధపడేవారు పరీక్షలు చేయించుకుని ప్రభుత్వం అందించే ఉచిత కంటి అద్దాలను పొందవచ్చునని తెలిపారు. ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో అత్యాధునిక పరికరాలను సమకూర్చి మెరుగైన వైద్యం అందిస్తున్నారని, పేదలు తమతమ పనులలో నిమగ్నమై తమ కంటిసమస్యలను పరిష్కరించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్న పరిస్థితిని గమనించిన ప్రభుత్వం ప్రజలవద్దకే వెళ్లి కంటిపరీక్షలు నిర్వహించివారి కంటి సమస్యలను పరిష్కరించడంతోపాటు అవసరమైన మందులు, కంటిఅద్దాలు అందించాలనే ఉద్దేశ్యంతో కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. 100రోజులుపాటు నిర్వహించనున్న ఈ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, పామన్‌గుండ్ల సర్పంచి,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వడ్డె సైదిరెడ్డి, ఉపసర్పంచి చెరుకు నర్సింహ, గ్రామశాఖ అధ్యక్షులు గుండాల శ్రీనుగౌడ్, నూకల చంద్రయ్య, కొప్పు రాములు, గుండాల కృష్ణయ్య, పల్లె శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

*నిడమనూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఇండ్లకోటయ్యగూడెం, తుమ్మడం, ఊట్కూరు గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం మినహా ఏ రాష్ట్రంలో కూడా రైతులు పండించిన పంటలను పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం లేదని, రైతుల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేసి రైతు బాంధవుడిగా నిలిచారన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోకుండా రైతులందరూ ప్రభుత్వం సూచించిన నాణ్యతా ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. అదే విధంగా వేంపాడు గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను తేమ లేకుండా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎ ంపీపీ బొల్లం జయమ్మ, జడ్పీటీసి రామేశ్వరి మటా ్టరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రామారావు, సర్పంచ్ నర్మద, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంకతి వెంకట రమణ, మాజీ ఎంపిపి చేకూరి హనుమంతరావు, సర్పంచ్ విజయ్‌కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ జానయ్య, ఎంపిటిసి రాధ నరేందర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్, మండల బిఆర్ఎస్ అధ ్యక్షులు తాటి సత్యపాల్, కోట్ల సైదులు, బత్తుల సుజయ్, ఏపీఎం నరసింహ, సీఈవో జానయ్య, గోగుల వెంకన్న, నన్నెబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

*కోదాడ టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని తమ్మరలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఆవుల రామారావుతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం మినహా ఏ రాష్ట్రంలో కూడా రైతులు పండించిన పంటలను పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం లేదని, రైతుల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేసి రైతు బాంధవుడిగా నిలిచారన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోకుండా రైతులందరూ ప్రభుత్వం సూచించిన నాణ్యతా ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బుడిగం నరేష్, కౌన్సిలర్ సామినేని నరేష్, డైరెక్టర్ కమతం వెంకటయ్య, ఒరుగంటి



శ్రీనివాసరెడ్డి, గుండపునేని ప్రభాకర్‌రావు, చంద్రమౌళి, దేవాలయ చైర్మన్ కనగాల శ్రీధర్, సామినేని వెంకటేశ్వరరావు, బొల్లు ప్రసాద్, కమతం రాజేశ్వరరావు, కృష్ణయ్య, పోచం పూర్ణయ్య, హరిబాబు, ఏఈవో చాంద్‌భీ, సీఈవో మంద వెంకటేశ్వర్లు, గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

*నిడమనూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత ్వం ధాన్యం కొనుగోలు చేయమని చెప్పినా ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు ఇబ్బందులు కలగకూడదని రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత ్వమే కొనుగోలు చేస్తుందన్నారు. యాసంగి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, ఎంపీపీ బొల్లం జయమ్మ, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటి సత్యపాల్, బొల్లం రవి, మెరుగు రామలింగయ్య, జాల పాపయ్య, సర్పంచ్ కొండ జానయ్య, ఆనంద్, లక్కమళ్ల మధు, భాస్కర్, శంకరయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలి

*నిడమనూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*

మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ రవి రామలింగమ్మ, ఎంపిటిసి సత్యనారాయణ సైదమ్మలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక ్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని, కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన వారు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేయించుకుని అంధత్వ రహిత సమాజాన్ని నిర్మించాలని కోరారు. కంటి సమస్యలు రాకుండా ఉండాలంటే సెల్‌ఫోన్ వాడకం తగ్గించాలని, టివిని కనీసం ఏడు అడుగుల దూరం నుండి వీక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ పెద్ద రామలింగయ్య, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## భాదిత కుటుంబాన్ని పరామర్శించిన కుంభం కృష్ణారెడ్డి

*నాంపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*

నాంపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు శిరందాసు సత్యనారాయణ గత పది రోజుల క్రితం మృతి చెందారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి బుధవారం దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని మనోధైర్యం కల్పించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్య క్రమంలో వార్డు సభ్యులు కర్నె యాదయ్య, కొండయ్య, వేలాద్రి, రాజశేఖర్‌రెడ్డి, నాంపల్లి హనుమంతు, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు భూములు పంపిణీ చేయాలి

*కనగల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*

పేదలకు భూములు పంపిణీ చేయడం ద్వారానే ఆర్థికంగా బలోపేతం అవుతారని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సీపీఎం సీనియర్ నాయకులు వేముల నాగయ్య 7వ వర్ధంతి సందర్భంగా స్థూపం దగ్గర ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి నుండే కమ్యూనిస్టు భావాలవైపు ఆకర్షితుడైన నాగయ్య పాలేరుల జీతాలు పెరగాలని, పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, కూలీ రేట్లు పెంచాలని, భూములు పంచాలని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఎస్ఎల్‌బిసి కోసం జరిగిన పోరాటంలో చురుకుగా పాల్గొని ప్రజలను సమీకరించారన్నారు. గీత, వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని అన్నారు. ఆయన స్ఫూర్తితో నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై జరిగే పోరాటాల్లో ప్రజలు పాల్గొనడం ద్వారానే వారికి నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, మండల సహాయ కార్యదర్శి కానుగు లింగస్వామి, నాయకులు పోలే సత్యనారాయణ, నెలగొందారాసి లింగయ్య, అక్రమ్, సుల్తానా, లక్ష్మమ్మ, రాంబాబు, కుటుంబ సభ్యులు వేముల సాయమ్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో దొంగల ముఠా హల్‌చల్

### సీసీ కెమెరాల్లో రికార్డయిన దొంగల ముఠా కదలికలు

*నల్లగొండ టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లాలో మంగళవారం రాత్రి దొంగల ముఠా హల్‌చల్ చేసింది. మారణాయుధాలతో పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో ఉన్న మూడు కాలనీల్లో సంచారం చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ రోడ్‌లోని లక్ష్మీనివాస్ అపార్టుమెంట్, బృందావన కాలనీ, విశ్వనాథ కాలనీలో నలుగురు సభ్యుల దొంగల ముఠా మంగళవారం అర్ధరాత్రి సంచరించింది. లక్ష్మీనివాస్ అపార్టుమెంట్‌లో కమ్యూనిటీ హాల్, జి8 ప్లాట్‌ల తాళాలు పగులగొట్టారు. ఫస్ట్ ఫ్లోర్ మొత్తం తిరిగారు. అలాగే పక్కనే ఉన్న రెండు కాలనీల్లో దొంగలు తిరిగారు. రాత్రి మాత్రం నలుగురు దొంగల ముఠా సభ్యులు ఓ బస్తా సంచిలో కత్తులు, కట్టర్లు తీసుకుని వచ్చారు. వాటితోనే డోర్ లాక్ కట్ చేశారు. కొద్ది రోజుల కింద అపార్టుమెంట్ పక్కన ఉన్న కాలనీలో ఓ ఇ ంట్లో దొంగలు పడి నగదు, బంగారం ఎత్తుకెళ్లారు. అంతర్ రాష్ట్ర సంచారం చేస్తున్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఇకపోతే దొంగల ముఠా సంచరించిన ఘటన ఆయా కాలనీలో ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. సీసీ కెమెరాల ఫుటేజి ఆధారంగా దొంగలను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదరైనా, అనుమానిత వ్యక్తులు సంచరించినా వెంటనే సమాచారం అందించాలన్నారు.

# ఉపాధి కూలీలకు రోజు కూలీ రూ. 600 ఇవ్వాలి

## వ్యకాస జిల్లా అధ్యక్షులు బొజ్జ చినవెంకులు డిమాండ్

*కేతేపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:*

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల అనుగుణంగా రోజు కూలీ ఆరు వందల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చినవెంకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున కేతేపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి వారి సమస్యలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం కూలీల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వలన పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కార్మికులను దూరం చేస్తున్న మోడికి వ్యతిరేకంగా పోరాడలని పిలుపునిచ్చారు. రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు అడ్డుఅదుపు లేకుండా పెరుగుతున్నాయని



పెరుగుతున్న ధరలను నియంత్రణ చేయడంలో కేంద్ర ప్రభుత్వ విఫలమయ్యిందని విమర్శించారు. ఉపాధి హామీలో పనిచేస్తున్న కార్మికులకు శ్రమకు తగిన వేతనాలు రావడం లేదని క్యూబిక్ మీటర్ రేటు పెంచాలని పని చేసే చోట సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు చింతపల్లి లూర్థుమారయ్య, నాయకులు వీరబోయిన సౌడయ్య, జటంగి ఎల్లమ్మ, మందాసు పెద్ద మల్లయ్య, మారయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

*తిప్పర్తి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:*

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. తిప్పర్తి మండలంలోని మండలంలో 16ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించి మద్దుతు ధరను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధాన్యం పెరిగిందన్నారు. ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం ఏకైక ప్రభుత్వం అని అన్నారు. రైతులు మార్కెట్‌లో పాడిక్లీనర్లు ఉన్నాయని స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి లింగారావు, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పల్‌రెడ్డి



రవీందర్‌రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కందుల రేణుక లక్ష్మయ్య రొట్టెల రమేష్, కొమ్ముగిరి, వనపర్తి, జ్యోతి కొండ్ర స్వరూప, కంచర్ల విజయ, వనపర్తి నాగేశ్వర్‌రావు, సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు (ఐకేపి) కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు

*గుర్రంపోడ్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:*

గుర్రంపోడ్ మండలంలోని పాల్వాయి,జిన్నాయిచింత గ్రామాలలో ధాన్యం కొనుగోలు (ఐకేపి) కేంద్రాలను ప్రారంభించారు. ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి వజ్జ రామేశ్వరి ధనంజయ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల ధాన్యానికి మద్దతు ధర ప్రకటించి ఐకేపి కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మోడీ రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయనని మొండికేసిన కేసిఆర్ కొనుగోలు చేసి మాది రైతు ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని నిరూపించారు. రైతులు ధాన్యాన్ని ఐకేపి కేంద్రాలలో మద్దతు ధరకే అమ్ముకోవాలి దళారులను నమ్మి మోసపోవద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గట్టుపల్లి నిర్మల మణిపాల్‌రెడ్డి, మర్రి అనిత సైదులు మాజీ ఎంపిపి సామల బొజ్జయ్య, ఏవో మాధవరెడ్డి, ఏఈఓ ప్రేమలత, ఏపిఎం మస్తిశ్వరరావు, సీసీలు, శ్రీశైలం, శేఖర్, అధ్య



క్షురాలు, సమీ, రాధిక మరియు బిఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాలు సుజాత, గ్రామ రైతు బంధు సమితి అధ్యక్షులు నల్ల వెంకటయ్య, జోగు వెంకన్న, నడ్డి యాదగిరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శోభకృత్ నామ సంవత్సర తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

*కోదాడ టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శోభకృత్ నామ సంవత్సర తెలుగు క్యాలెండర్‌ను విహెచ్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి యాదా సురేష్ చేతుల మీదుగా పట్టణంలోని వారి నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సంస్కృతి, సంప్రదాయం ప్రకారం నూతన సంవత్సరాన్ని ఉగాది నుండి ఉగాది వరకు పరిగణించడం జరుగుతుందని, అందులో భాగంగానే విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంతం ప్రచురించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందుల లక్ష్మీనర్సింహశాస్త్రి, భజరంగ్‌దళ జిల్లా సంయోజక్ యాదా నవీన్, ఎరగాని పవన్, అంబడికర్ర వెంకటేష్, ఓరుగంటి సాయి, రాచకొండ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# వీడియోగ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి కృషి

*కోదాడ రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



వీడియోగ్రాఫర్ల యూనియన్ సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో కోదాడ ఫోటో, వీడియో గ్రాఫర్ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కోదాడలో నిర్మిస్తున్న ఆ సంఘ నూతన భవన నిర్మాణానికి ఆర్థికంగా సహకరిస్తానని తెలిపారు. సమాజంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని ఫోటో రూపంలో ప్రజలకు చూపించేది ఫోటోగ్రాఫరేనని ఆయన అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సంఘ అధ్యక్షులు పిల్లుట్ల వెంకట్, ప్రధాన కార్యదర్శి మరికంటటి లక్ష్మణ్, కోశాధికారి వత్సవాయి ఉపేందర్, కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, కూరుట్ల లాలు, బొమ్మల వెంకన్న, జెమిని నరేష్, నక్కా సురేష్, శ్రీను, శేఖర్‌రెడ్డి, సైదులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*కేతేపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:*



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతేపల్లి మండలం కాసనగోడు, బొప్పారం, కొత్తపేట గ్రామాలల్లో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే చిరుమర్తి ప్రారంభించారు. ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ రైతులకు, సాగునీరు, ఉచిత విద్యుత్ పెట్టుబడి సాయం అందించడంతో అధిక ధాన్యం ఉత్పత్తిలో దేశంలో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఎకరానికి రూ. 10వేల పెట్టుబడి సాయం కింద అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతులు తమ కళ్ళలా వద్దనే ఆరబోసి నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు.

# అనుభవం కలిగిన అధ్యాపకులతో ఎన్ఆర్ఎస్ ఏర్పాటు చేయడం అభినందనీయం

*కోదాడ రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*

మేధాసంపత్తి, అనుభవం కలిగిన అధ్యాపకులతో ఐఐటి స్థాయి కాలేజిని కోదాడలో ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. పట్టణ పరిధిలో ఎన్ఆర్ఎస్ ఐఐటి మెడికల్ అకాడమీని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మెరుగైన విద్య కోసం విద్యార్థులు తల్లిదండ్రులను విడిచి దూర ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామీణ ప్రాంత వాతావరణంలో కోదాడ పట్టణంలోనే ఐఐటి అకాడమీ ప్రారంభించడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేసు ్తందన్నారు. ఎన్ఆర్ఎస్ ఐఐటి మెడికల్ అకాడమీ ఏర్పాటు పట్ల ఆయన కాలేజి యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం అకాడమీ చైర్మన్ వడ్డె రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోదన అందించేందుకు అన్ని సదుపాయాలతో ఎన ఆర్ఎస్ ఐఐటి మెడికల్ అకాడమీ స్థాపించినట్లు తెలిపారు.



అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక గదులతో ఏసీ, నాన్ ఏసీ రూమ్‌లను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించనున్నట్లు తెలిపారు. కోదాడలోనే హైద్రాబాద్‌కు మించిన సౌకర్యాలతో అకాడమీ ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటికే అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పెద్ద ఎత్తున స్పందన ఉందని తెలిపారు. లిమిటెడ్ సీట్స్ ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అడ్మిషన్‌లు తీసుకు ంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, డాక్టర్ సుబ్బారావు, అకాడమీ డైరెక్టర్ యారమాసు మనోహర్‌రెడ్డి, సెక్రటరీ వై. నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ వేణు, అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### - హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పల్లె నాగేశ్వరరావు

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్య క్షులు పల్లె నాగేశ్వరరావు అన్నారు. హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పల్లె నాగేశ్వరరావుకు ఘన స్వాగతం పలికి స్థానిక కోర్టుప్రాంగణంలో ఆత్మీయ సన్మాన సత్కార కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి జూనియర్ న్యాయవాదుల సమ స్యలు తీసుకెళ్లి వారికి నెలకు రూ.15వేల ఉపకార వేతనం అందించేందుకు కృషి చేస్తానని, న్యాయ వాదుల హక్కులు, రక్షణ కొరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెసా ్తమనా ్నరు. న్యాయవాదుల జోలికి వస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హుజూర్‌నగర్ న్యాయస్థానంకు జిల్లా అదనపు కోర్టు మంజూరు కావడంలో హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ సభ్యుల కృషి ఎంతోఉందని వారిని అభినందిస్తు న్నానన్నారు. అనంతరం కోర్టు భవనం పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులరి ్పంచారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్య దర్శులు సాముల రాంరెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, న్యాయ వాదులు కాల్వ శ్రీనివాసరావు, రవికుమార్, యాదగిరి, అంజ య్య, రమణారెడ్డి, చంద్రయ్య, కృష్ణయ్య, శ్రీనివాసరావు,సురేష్, శంకర్‌నాయక్, సురేష్‌నాయక్, మహేష్, సైదాహుస్సేన్, క్రాంతి కుమార్, ప్రదీప్తి, రమాదేవి, వెంకటేశ్వర్లు, గోపీనాథ్, వీరయ్య, వెంకటేశ్వర్లు, మాధవరెడ్డి, నారాయణరెడ్డి, నగేష్ రాథోడ్, బాలాజీనాయక్, అంబటి శ్రీనివాసరెడ్డి, విజికె.మూర్తి తదితరులు పాల్గొనా ్నరు.

# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు

*నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



నేరేడుచర్లలో కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా వేడు కలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిని ్సపల్ వై.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 10వ తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థినీ విదా ్యర్థులు తమకు అభిరుచిగా ఉన్న విద్యనభ్యసించి ఉన్నత చదువులు చదివి పాఠశాలకు తగిన గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గడ్డం జగన్‌మోహన్‌రెడ్డి, మురారిశెట్టి రమేష్, కట్ట నళిని, శ్రీధర్‌రెడ్డి, సిబ్బంది లూకాస్,పద్మ,వీరాంజనేయులు, రవీందర్ రెడ్డి, సీతారాములు, నాగయ్య, స్రవంతి, లక్ష్మి పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చేంత వరకు పోరాటం

### -జిల్లా బిజెపి అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి

*నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో ప్రభుత్వ భూములలో నిరుపేదలకు ఇండ్లస్థలాలు ఇచే ్చంత వరకు నిర్వహిస్తున్న పోరాటంలో బిజెపి మద్దతు ఇస్తుందని భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి అన్నారు. ఆయన బుధవారం నేరేడుచర్లలో ఇండ్లస్థలాల కోసం నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న దీక్షలో పాల్గొన్న సందర్భంగా మాట్లాడుతూ పేదల తరపున బిజెపి నిరంతరం పోరాడుతుందని ఇండ్లులేని నిరుపేదలకు రా ష్ట్ర ప్రభుత్వండబల్ బెడ్‌రూంలు కట్టిస్తామని పేదలను మోసం చేసిందని ఆరోపించారు. నిరుపేదల కోరిక ప్రకారం ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బాల వెంకటేశ్వర్లు, పట్టణ, మండల అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పార్తనబోయిన విజయ్‌కుమార్, జిల్లా కార ్యదర్శి తోట శేషు, బిజెపినాయకులు కొత్తూరి వెంకటేశ్వర్లు, తాళ్లూరి రమేష్, పత్తిపాటి విజయ్, అంబళ్ల నరేష్, గున్‌రెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, నర్సింగ్ అంజయ్య, జూలూరి అశోక్, కొణతం నాగిరెడ్డి, దిద్దకుంట్ల విజయరెడ్డి, గొడ్డేటి పవన్, తాళ్ల నరేందర్‌రెడ్డి, పర్సనబోయిన సత్యం, ప్రవీణ్, అంబటి నాగేశ్వరరావు, దేవిరెడ్డి నాగిరెడ్డి, కాల్వ సైదులు, సురేష్, సతీష్, జొన్నలగడ్డ శ్రీను, నరేష్, సిద్ధు, నాగసైదులు, కిరణ్, మట్టయ్య, మెట్టు మధు, నిరుపేదల సంఘం నాయకులు వాసా పల్లయ ్య, హుస్సేన్, వాసా కరుణాకర్, మాలాంబి తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలుకేంద్రం ఏర్పాటు

### - కొనుగోలుకేంద్రం ప్రారంభించిన పిఏసియస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలంటే ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ్మాలని పిఏసియస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని వేపలసింగారం రోడ్డులో పిఏసిఎస్‌ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ రైతులు దళారీల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం అన్ని ప్రాంతాలలో ధాన ్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఈ అవకాశాన్ని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసియస్ ఉపాధ్యక్షులు కంచర్ల మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్లు జక్కుల మల్లమ్మ, దేవరం మల్లీశ ్వరి, మీసాల శ్యాంసుందర్, కటారి శ్రీను, జక్కుల నరేందర్, గోసుల శ్రీను, రాయల వెంకటేశ్వర్లు, భూక్య లచ్చిరాంనాయక్, దుగ్గి బ్రహ ్మం, సెక్రటరీ నరేందర్‌రెడ్డి, పిఏసియస్ సిబ ్బంది, రైతులు పాల్గొనా ్నరు.

# ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో విస్తృత దాడులు

### - 630 కేజీల నల్లబెల్లం, 20 కేజీల పటిక, 35 లీటర్ల నాటుసారా పట్టివేత

### - మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం, 5 గురు అరెస్ట్

*హుజూర్‌నగర్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త*




హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని గరిడేపల్లి, పాలకీడు, మఠంపల్లి మండలాల్లో ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం విస్తృతదాడులు నిర్వహించారు. ఎకై ్సజ్ సిఐ జి.నాగార్జునరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో అరవింద్ అనే వ్యక్తి 40కేజీల బెల్లం, 5లీటర్ల నాటుసారాను టివిఎస్ ఎక్సెల్ మోటార్‌సైకిల్‌పై తరలిస్తుండగా పట్టుకున్నామని, కపూడియాతండాకు చెందిన వాంకుడోతు రవీందర్, హీరోడాన్ వాహనంపై 10కేజీల బెల్లం, 10లీటర్ల నాటుసారా తరలిసు ్తండగా పట్టుకొని స్వాధీనం చేసుకున్నామన్నారు. గరిడేపల్లికి చెందిన గుండు ఆంజనేయులు తన ఇంటి వద్ద సారా అమ్ముతున్న విషయం తెలుసుకొని 5లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామని, భీలా ్యనాయక్‌తండాకు చెందిన బాణోతు భకు వ్యక్తి ఇంటి నుండి బండి, 11బస్తాల నల్లబెల్లం, 10లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామని, గరిడేపల్లి గ్రామ శివారులో లావూరి వెంకన్నద్విచక్రవాహనంపై తరలిస్తున్న 20కేజీల పటిక, 5లీటర్ల నాటుసారాను పట్టుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిఐలు సతీష్‌రెడ్డి, వెంకన్న, సిబ్బంది నాగరాజు, రఫీ, నాగయ్య, నాగమణి,ధనుంజయ తదితరులు పాల్గొనా ్నరు.

# ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### - ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*దామరచర్ల ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



రైతు పండించిన ప్రతి గింజను మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేసు ్తందని మిరా ్యలగూడ ఎమ్మెల్యే ఎన్.భాస్కర్‌రావు అన్నారు. బుధవారం మండలకేంద్రమైన దామరచర్ల, తెట్టెకుంట గ్రామాలలో ధాన్యం కొనుగోలుకేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సర్కార్ రైతులకోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, రైతులు మోసపోకుండా ధాన్యం కొనుగోలును ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పిస్తు దన్నారు. రైతులు తమ ధాన్యాన్ని మాయిశ్చర్ వచ్చేలాగా ఆరబెట్టుకొని తీసుకువచ్చి అధికారులకు సహకరించాల ని కోరారు. ఈ కార్య క్రమంలో డిసిఎంఎస్ ఉమ్మడి జిల్లాల వైస్ చైర్మన్ దుర ్గంపూడి నారాయణరెడ్డి, కుందూరు వీ రకోటిరెడ్డి, జడ్‌పిటిసి ఆంగోతు లలిత, ఎంపిపి ధీరావత్ నందిని, సీనియర్ నాయకులు పడిగపాటి పెద కోటిరెడ్డి, బి.వెంకటేశ్వర్లు, ఎండి.యూసుఫ్, ఎస్‌కె.నాగుల్‌మీరా, పడిగపాటి శ్రీనివాసరెడ్డి, బాలసత్యనారాయణ తదితరు లు పాల్గొన్నారు.

# స్టడీ మెటీరియల్ పంపిణీ

*నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



నేరేడుచర్ల లయన్ ్సక్లబ్ ఆధ్వర్యంలో మున్సిపాల్టీ పరిధిలోని శివాజీనగర్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగార్థులకు స్టడీ మెటీరియల్‌ను లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ పోలీస్ కానిస్టేబుల్ ఎంపికకు పరీక్ష రాసే అభ్యర్థులు పట్టుదలతో శ్రమించి చదివి ఉద్యోగాలు సాధించి కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. లయన్ ్సక్లబ్ ఎల్లపుడు ప్రోత్సా హాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ ్సక్లబ్ ప్రధాన కార్యదర్శి చల్లా ప్రభాకర్‌రెడ్డి, గ్లోబల్ యాక్షన్‌టీం సమన్వయకర్త కర్రి సూర్యనారాయణరెడ్డి, తక్కెళ్ల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*హుజూర్‌నగర్‌రూరల్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త*



మండలంలోని లింగగిరి గ్రామ పంచాయితీ పరిధిలో ఏరా ్పటు చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం వారి వరిధాన్యం కొనుగోలుకేంద్రాన్ని బుధవారం ఎంపిపి గూడెపు శ్రీనివాస్, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్నాటి అంజిరెడ్డి, ఎంపిటిసి జయమ్మ, డిసిసిబి చైర్మన్ కట్ట గోపాల్‌రావు, ఆర్ఐ సూర్యనారాయణ, బిఆర్ఎస్ గ్రామపార్ ్టీ అధ్యక్షులు వల్లభనేని లక్ష్మణరావు, వ్యవసాయ సహకారసంఘం డైరెక్టర్లు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొనా ్నరు.

# ఇండ్లులేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఒక వరం

## -ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి



**తుర్కపల్లి ప్రభాతవార్త:**

ఇల్లులేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఒక వరమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్మించిన 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఒకటని అన్నారు. ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్న నిరుపేదలకు ప్రభుత్వం అన్ని విధాలుగా, అన్ని సౌకర్యాలతో నిర్మించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేస్తుందని అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్మించిన 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గాను మండల కేంద్రానికి చెందిన 176 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. అందులో 29 మంది అర్హులను అధికారులు పారదర్శకంగా గుర్తించి వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సొంతంగా వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని, అమ్మటం నేరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల స్పెషల్ ఆఫీసర్ జినుకల శ్యాంసుందర్, తహసిల్దార్ బ్రహ్మయ్య, రోడ్లు భవనాల శాఖ ఈఈ శంకరయ్య, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, రైతు బంధు మండల కన్వీనర్ శెట్టి నరసింహులు, ఎంపీటీసీలు బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, గిదెన్ద కరుణాకర్, ఉపసర్పంచ్ తలారి హేమలత శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, ములకలపల్లి సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, ఏఈ రవికుమార్, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శైలజ, మాజీ సర్పంచ్ సోమోల వెంకటేష్, నాయకులు చాడ కర్ణాకర్‌రెడ్డి, ఏసబోయిన రాజయ్య, బద్ధూ నాయక్, గుడిపాటి కర్ణాకర్‌రెడ్డి, భాస్కర్ నాయక్, శ్రీత రాజు, సింగం వెంకటేశం, నాయకులు, కార్యకర్తలు, డబుల్ బెడ్ రూమ్‌ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన దళితుల భూమిపై విచారణ



**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం బంధువుల గ్రామ పరిధిలోని దళితుల భూమి దురాక్రమనకు గురవుతుండడంతో బుధవారం తహసిల్దార్ రవికుమార్ బృందం విచారణ చేశారు. సర్వే నెంబర్ 177లో 15 ఎకరాల భూమి భూదాన్ బోర్డు 1979లో ఇవ్వగా సమిష్టి వ్యవసాయం చేసుకొనుటకు పాళ్ల వారీగా ఇద్దరిద్దరీ చొప్పున పేర్లపై ఉండునట్లు సామరస్యపూర్వక ఒప్పందం చేసుకోగా అందులో 10 మంది పేర్లు కబ్జా కాలంలో ఉన్నాయని, దాని ప్రకారం 44 సంవత్సారాలుగా సమిష్టిగా సాగు చేసుకొనుచుండగా ఆ భూమి ధరణి పేరుతో కబ్బా కాలం తొలగించిన కారణంగా పట్టాదారు కాలంలో ఉన్న దొరలు కొంతమంది స్వార్థపరులతో చేతులు కలిపి తమ దళితుల భూమిని అక్రమించుకొనుటకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. కొంతమంది లంచగొండి రెవెన్యూ అధికారులు 2018లో విచ్చలవిడిగా రెవెన్యూ రికార్డులను మార్చిరని, అందులోని 5 ఎకరాల భూమిని భూదాన్ పేరన లేకుండా చేతివాటం ప్రదర్శించి అన్యాక్రాంతం చయుటకు ప్రయత్నించారని ఆరోపించారు. ఈ విషయం తెలిసిన బొందుగుల గ్రామ ఎస్సీ మాదిగా కులస్థులు గత నెలలో జిల్లా కలెక్టర్‌కి,తహసిల్దార్‌కు విచారణ జరిపి దళితులకు న్యాయం చేయవలసిందిగా కోరగా, నీళ్ల విసిట్ చేసి రెవెన్యూ అధికారులు పంచనామా చేశారు.

# ఈ నెల 14న అంబేద్కర్ భవనం ప్రారంభోత్సవం

**దేవరకొండ,ఏప్రిల్ 12,ప్రభాతవార్త :**

ఈ నెల 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ భవనం ప్రారంభోత్సవం చేయనున్నట్లు దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధళిత సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.160కోట్లతో అంబేద్కర్ భవనం నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. అంబేద్కర్ ఆలోచనా విధానాలే దేశానికి శ్రేయస్కరమని భావించడం వల్లే తెలంగాణ ప్రభుత్వం ఆ మహానుభావుడికి 125అడుగుల ఎత్తైయిన విగ్రహం నిర్మించిందని తెలిపారు. ధళిత బంధుతో ధళితుల కుటుంబాల్లో సరికొత్త కాంతులు వెదజల్లాయని, అంబేద్కర్ ఆశయాలకు రూపం కెసిఆర్ అని అన్నారు. భవిష్యత్తు తరాలకు బాబా సాహెబ్ ఐన్నత్యాన్ని చాటేలా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ధళిత సంక్షేమంతోనే దేశాభివృద్ధి అని,ధళితుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం , డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ముఖ్య మంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డివో గోపిరాం, ఏఎస్‌డబ్ల్యూవో వెంకట కృష్ణ,బాబు జగ్జీవన్‌రావ్, అంబేద్కర్ జయంతి ఉత్సవాల రాష్ట్ర కోఆర్డినేటర్ మాస బాస్కర్, ధళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గ ప్రజలే నాబలం బలగం

## ...ఎమ్మెల్యే కూసుకుంట్ల,ఎంపి బడుగుల

**చండూరు,ఏప్రిల్ 12,ప్రభాతవార్త :**

మునుగోడు నియోజకవర్గ ప్రజలే నాబలం బలగం అని మునుగోడు శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.కొండాపురం,నెర్మట, దోనిపాముల పరిధిలో గల గ్రామాలకు బుధవారం బిఆర్‌సి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలే నాబలగం , బలం అని అన్నారు. మళ్లీ మునుగోడు గడ్డపై గులాబి జెండా ఎగురవేసి కెసిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. గత ప్రభుత్వాల హయాంలో జరిగిందేమి లేదని, 2014కు ముందు నియోజకవర్గంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని, ఆతరువాత కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాతనే నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. కళ్యాణ లక్ష్మి ,షాదిముబారక్ , రైతుభీమా, రైతు బంధు తదితర పథకాలు ఎక్కడా లేని విదంగా అమలు జరుగుతున్నాయని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు గ్రామాలలో సిసిరోడ్లు వేయడం జరిగిందని అన్నారు. ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ 75సంవత్సరాలలో జరగని



అభివృద్ధి 9సంవత్సరాలలో జరిగిందని ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుబంధు, కెసిఆర్‌కిట్, ఉచిత విద్యుత్ ప్రవేశపెట్టి అమలు చేసు్తన్నారన్నారు. మాజి ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చేయలేని పనులను మన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కేవలం 5నెలల్లో అభివృధినద చేశారన్నారు. గ్యాస్ పెట్రోల్ ధరలు పెంచింది కేంద్ర ప్రభుత్వం అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని మళ్లీ మునుగోడు గడ్డపై ఎమ్మెల్యేగా చేయాలని కోరారు. ఈ కార్యనరకమంలోజిల్లా పరిషతక్ష్ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి,స్థానిక ఎంపిపి పల్లె కళ్యాణి రవికుమార్, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మరగోని వెంకన్న, మార్కెట్ కమిటి చైర్మన్ గుర్రం మాదవి వెంకట్‌రెడ్డి, చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న,సీనియర్ టిఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్‌రావు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు కోడి వెంకన్న, మండల

ఉపాధ్యక్షులు కురుపాటి సుదర్శన్, మహిళా అధ్యక్షురాలు పెండ్యాల గీత , రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ గుండమల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు ఎత్తపు మదుసూదన్ రావు, యువత విభాగం అధ్యక్షులు ఉజ్జిని అనిల్‌రావు, మాజి రైతు సేవా సహకార సంఘంచైర్మన్ బొబ్బల శ్రీనివాస్‌రెడ్డి, గట్టుప్పల టిఆర్ఎస్ నాయకులు ఎడం కైలాసం ,ప్రజా పత్రినిధులు , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆవిష్కరణకు అంబేద్కర్ విగ్రహం ముస్తాబు

**చందంపేట,ఏప్రిల్ 12,ప్రభాతవార్త :**



చందంపేట మండలంలోని తెల్దేవరపల్లి గ్రామంలో ఏర్పాటు చేసే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.నేడు విగ్రహ ఆవిష్కరణ గావిస్తున్నట్లు గ్రామ ఉప సర్పంచ్ కిన్నెర హరికృష్ణ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తరి గోవర్ధన్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ గురువారం ఉదయం 11 గంటలకు ఉంటుందని ,కార్యక్రమానికి దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ , మాజి శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్, పిఏసిఎస్ చైర్మన్ జాలే నర్సింహారెడ్డి, స్థానిక ఎంపిపి పార్వతి చందు నాయక్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. మేధావులు , విద్యావంతులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బంగురాల గణేష్, కుక్కముడి లక్ష్మయ్య, మద్దిమడుగు అంజయ్యలు తెలిపారు.

# కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



**చండూరు,ఏప్రిల్ 12,ప్రభాతవార్త :**

చండూరు మున్సిపాలిటీలో బుధవారం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మున్సిపాలిటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డేపల్లి బాస్కర్ పాల్గొని మాట్లాడుతూ పార్టీ నాయకులు వల్ల కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారని,పార్టీ అధిష్టానం మునుగోడు టికెట్ ఎవరికి ఇస్తే వారికి పనిచేయడానికి మునుగోడు నియోజకవర్గ ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు.గ్రూపు రాజకీయాలవల్ల కార్యకర్తల మనోభావాలు దెబ్బతింటున్నాయని కార్యకర్తలను వేరు చేయవద్దని, వారికి అండగా ఉండాలని అన్నారు. నాయకులు పదవులకోసం కొట్లాడకుండా కార్యకర్తలకోసం పార్టీ అభివృద్ధికోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బరుకల భిక్షం, కురుపాటి గణేష్, పుల్లెంల మాజి ఎంపిటిసి సీత యాదయ్య, పాలకూరి నాగరాజు, వర్కాల యాద్య, దేవోజి తదితరులు పాల్గొన్నారు.

# వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మకు పురోహిత వైదిక రత్న బిరుదు

## -నంది పురస్కారం అవార్డు ప్రధానం



**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేటకు చెందిన బ్రాహ్మణోత్తములు, సేవా తత్పరులు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మను పురోహిత వైదిక రత్న బిరుదుతోపాటు ఉగాది నంది పురస్కారం అవార్డుతో సత్కరించారు. బుధవారం నిర్వాహకులు వివరాలు తెలుపుతూ హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో బిరుదు, అవార్డు ప్రధానం చేసి పలువురు అభినందించారు. కళానిలయం సాంస్కృతిక సంస్థ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆ సంస్థ ఫౌండర్ సెక్రటరీ అధ్యక్షులు ఏ.సురేందర్ పుష్ప దంపతులు కార్యక్రమాన్ని నిర్వహించారు. సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మతోపాటు పురోహితులు, వైదిక బ్రాహ్మణులు, పలువురు ప్రముఖులు, పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శోభకృత్ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా ఈ అవార్డుల పురస్కారం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో రాజాపేటకు చెందిన చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్యాత్మిక సేవా రంగంలో ఎనలేని సేవలు చేస్తున్న సందర్భంగా ఆయనకు బిరుదు, అవార్డులు దక్కాయని తెలిపారు. తన తండ్రి చలివేదుల శ్రీనివాసమూర్తి ఆశయ సాధన కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను ప్రశంసా పత్రం, జ్ఞాపిక, శాలువాతో సత్కరించి ప్రశంసించారు. ఉత్తమ పురోహితుడైన రామకృష్ణ శర్మను రాజాపేట మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, ఇతర ప్రతినిధులు, కుల పెద్దలు, నాయకులు వివిధ ఆలయాల నిర్వాహకులు, తోటి స్నేహితులు అభినందించారు. రాజాపేట ప్రజల క్షేమం, అభివృద్ధిని కోరుతూ నిత్యం పూజించే రామకృష్ణుడు జరిగిన సత్కారం రాజాపేటకే గర్వకారణమని కొనియాడారు.

# ఉపాధ్యాయుని మృతి పట్ల సంతాపం తెలిపిన మంత్రి

**నాగారం 12 ప్రభాతవార్త**



నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు పిఆర్‌టియు సీనియర్ నాయకులు మేడిద రత్నం రాజు(50) గుండెపోటుతో మృతి చెందగా బుధవారం విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి కుటుంబాన్ని సందర్శించి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ యారాల నరసింహారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పడిశాల పెద్ద లింగయ్య, బద్రబోయిన సైదులు, సుదర్శన్‌రెడ్డి, సైదులు, వెంకన్న తదితరులు ఉన్నారు.

# ఉత్తమ సేవలు అందించాలి: ఎస్పీ

**సూర్యాపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**




జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఐపీఎస్‌ని మర్యాదపూర్వకంగా బుధవారం కోదాడ పట్టణ పీఎస్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు కలిసారు. ఈ సందర్భంగా ఎస్పీ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇరువురు సీఐలకు శుభాకాంక్షలు తెలిపి ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలపై వేగంగా స్పందించాలని అన్నారు. ఇతర అధికారులు సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

# దర్గా ఉర్సు ఉత్సవాలకు ఆహ్వానం

**ఆలేరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**



ఆలేరు మండల కేంద్రంలో శర్బనాపురం గ్రామంలో జిందేషా మదర్ బాబా దర్గా ఉత్సవాలకు ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్యకు బుధవారం యాదగిరిగుట్ట నివాసంలో ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అద్యక్షులు బుగ్గ నరేష్, ఉపసర్పంచ్ గడ్డమీది నరేష్, దర్గా పూజారి, బోడ బాబు, సిరిగిరి సారయ్య, సైదాపురం సురేష్, బోడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుల సమస్యలపై పోరాడుదాం

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**

హమాలీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వంపై పోరాటం చెయ్యాలని ఐఎఫ్టీయూ జిల్లా అద్యక్షులు కామళ్ల నవీన్ కోరారు. బుధవారం మండల పరిధిలోని సీతమ్మ తండాలో తెంలగాణ ప్రగతిశీల, మిల్ వర్కర్స్, హమాలీ వర్కర్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని




మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తరిమికొడదామని నూతన ప్రజాస్వామిక కార్మిక వర్గ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. దోపిడీ లేని సమాజం దొరల దౌర్జన్యాలను ఎండ కడుతూ నూతన కార్మిక వర్గం ప్రజాస్వామ్య హక్కులను కాపాడుతుందని అన్నారు. సుందరయ్య, రవీందర్, శ్రీను, బలరాం, సురేస్, శ్రీను, లింగ, రవి తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**ఎంపీపీ నెమ్మాది బిక్షం**

పెన్‌పహాడ్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య, డీఆర్డిఓ పిడి సుందరి కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అనాజిపురం, సింగారెడ్డి పాలెం, దూపహాడ్, భక్తళ్లపురం గ్రామాల్లో ఏర్పాటు ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో అనేక పథకాలు ప్రవేశపెట్టి రైతు బంధావులుగా మారారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ శేషగిరిరావు, సర్పంచ్లు చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, షేక్ షరీప్ ఉద్దీన్, బిట్టు నాగేశ్వరరావు, ఒంకర్, ఎంపీటీసీ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో రంజాన్ ఇఫ్తార్ విందు కోసం మూడు లక్షలు

**తుంగతుర్తి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**

తుంగతుర్తి నియోజకవర్గంలోని తొమ్మిది మండలాలకు రంజాన్ ఇఫ్తార్ విందుకోసం ప్రభుత్వం మూడు లక్షల రూపాయల నిధులు విడుదల చేసిందని తాసిల్దార్ రాంప్రసాద్ తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజవకవర్గంలోని నాగారం మండలానికి 29 వేల 200 రూపాయలు, తిరుమలగిరి మండలానికి 37,200 రూపాయలు, తుంగతుర్తి మండలానికి 43 వేలు, మద్దిరాల మండలానికి 19,600 రూ.లు, నూతనకల్ మండలానికి 21,600 రూ.లు, జాజిరెడ్డిగూడెం మండలానికి 42వేల రూ,లు, శాలిగౌరారం మండలానికి 42 వేల రూ,లు, అడ్డగూడురు మండలానికి 37,400 రూ.లు, మోత్కూర్ మండలానికి 46,400 రూ.లు, కేటాయించినట్లు తెలిపారు. దీనితో పాటు ఆయా మండలాలో ఉన్న ముస్లిం జనాభాకు అనుగుణంగా రంజాన్ దుస్తులు కూడా పంపినీ చేయనున్నట్లు తెలిపారు. ఇఫ్తార్ విందును ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

# టెండర్లకు ఆహ్వానం

**ఆలేరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**

ఆలేరు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్ర పరిధిలో వినియోగించిన వైద్య పరికరాలను విక్రయించేందుకు ఆసక్తిగల వారి నుండి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు సామాజిక ఆరోగ్య కేంద్రం ఉపవైద్యాదికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13 నుండి 17వ తేదీ వరకు టెండర్లను దాఖలు చేయాలని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**నాగారం 12 ప్రభాతవార్త**

రాహుల్ గాంధీకి మద్దతుగా ఈ నెల 14న మంచిర్యాలలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్యలు అన్నారు. బుధవారం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు రుణమాఫీ వెంటనే అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, పంది శ్రీను, ఎల్మకంటి సోమయ్య, వెంకటభిక్షం, నాతి వీరమల్లు, కడారి సోమయ్య, బత్తుల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇమాం హజ్రత్ అలి షహదత్ మాతం ప్రదర్శన

**యాదాద్రిభువనగిరి(ప్రతినిధి),ఏప్రిల్12 ప్రభాతవార్త:**

భువనగిరి షియా ముస్లిం సంఘం ఆధ్వర్యంలో గురువారం మాతం ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు షియా ముస్లిం సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సయ్యద్ రజా హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రవక్త మహ్మద్ (స.అ) అల్లుడు ఇమాం హజ్రత్ అలి(అ.స) షహదత్ వర్ధంతి పురస్కరించుకుని షియా ముస్లిం సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 4గంటల నుండి ఖాజీ మోహల్లాలోని బీబీకాఅలం పీర్ల చావడి నుంచి జంఖానా గూడెం హజ్రత్అబ్బాస్ పీర్ల చావడి మీదుగా షియా మసీదు వరకు మాతం నిర్వహిస్తారని అన్నారు.యువత హజ్రత్ అలి త్యాగాన్ని స్మరిస్తూ ఎదపై కత్తులతో బాదుకుంటారు.ఈ సంధర్భంగా షంస్అబ్బాస్ నఖ్వీ ధార్మిక సందేశం ఇస్తారు. షియా సంఘం అధ్యక్షుడు సయ్యద్ రజా హుస్సేన్, కార్యదర్శి సయ్యద్ కల్బే హుస్సేన్,లాయిఖ్అలి, సయ్యద్ తఖి హుస్సేన్,రషీద్, సయ్యద్ అద్నాన్ రజా తదితరులు పాల్గొంటున్నట్లు తెలిపారు.

# కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

**తిరుమలగిరి 12 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాల్టీలోని 4వ వార్డులో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి డా.కోటచలం బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. వేసవిలో ఎండలు తీవ్రంగా ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఎండ తీవ్రతపై ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఉదయం 10 గంటల లోపు సాయంత్రం 4 గంటల తర్వాత పనులకు వెళ్లాలని ఆయన తెలిపారు. దేశ వ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్న తరుణంలో ప్రజలు కోవిడ్ నిబంధనలను పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డా.వందన, సిహెచ్ఓ బిచ్చునాయక్, సంధ్య, అంగనివాడి టీచర్ కవిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని అడగడమే తప్ప..

తుర్కపల్లి ప్రభాతవార్త:



అర్హులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని ఆలేరు ఎమ్మెల్యేను అడగడానికి వెళ్తుంటే బీజేపీ నాయకులను అరెస్టు చేయడం అన్యాయమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి డొంకని రాజు గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అర్హులైన వారికే కాకుండా పక్క రాష్ట్రాల నుండి వచ్చిన వారికి భూములన్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించారని, అర్హులకే కేటాయించాలని ఎమ్మెల్యేని అడగడానికి వెళ్లిన తమను అన్యాయంగా అరెస్టు చేశాని అన్నారు. తనతోపాటు తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్‌ను అక్రమ అరెస్టు చేశారని తెలిపారు.

## ప్రీమియర్ కంపెనీలో అగ్ని ప్రమాదం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూర్ గ్రామంలో గల ప్రీమియర్ కంపెనీలో డీసీ 1 బిల్డింగ్‌లో బుధవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. వెంటనే సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది 3 ఫైర్ ఇంజన్ల సహాయంతో రెండు గంటల పాటు శ్రమించి మంటలు అదుపులోకి తీసుకువచ్చారు. ఎటువంటి ప్రాణనష్టము జరగపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదంలో సుమారు 50 రూ.లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు కంపెనీ అధికారులుఅంచనా వేస్తున్నారు. ఘటన ప్రమాద సమయంలో నలుగురు సిబ్బంది పని చేస్తున్నారు. జీ.శ్రీను పెద్ద కందుకూరు, జీ.ఎల్లయ్య మల్లాపురం, ఏ.వెంకటేష్ యాదగిరి పల్లి, జాగిళ్లపల్లి నరసయ్య పెద్ద కందుకూరుగా తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. దీనిపై సమగ్ర విచారణ జరుగుతున్నట్లు కంపెనీ అధికారులు వెల్లడించారు.

## రఘునాధపురం మండలం కోసం 246వ రోజుకు చేరుకున్న దీక్షలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ బుధవారం 246 రోజు చుట్టు ఉన్న గ్రామ ప్రజాల సమక్షంలో మహిళలు, యువకుల పెద్దలు పాల్గొన్నారు. ఉపసర్పంచ్ గంజిపాండు, చల్లూరి చిన్న పోచయ్య, ఎలగందుల శ్రీనివాస్, శ్యామల భాస్కర్, తుంగ బాలరాజు, గణపురం నర్సింహులు, కటకం శ్రీనివాస్, బల్ల మురళి, కలకుంట్ల కొమురయ్య, గోళికిరణ్, బొమ్మ నరేష్, బల్ల నరహరి, కటకం నగేష్, కటకం గణేష్, కటకం శివ, గుర్రం సిద్దిరాములు, వడ్డకొండ మధు, బోగ ఆంజనేయులు, లెల్లెపటి పాపిరెడ్డి, బందెల యదగిరి, వడ్లకొండ నారాయణ, ఎదునూరి ప్రభాకర్, లెల్లపాటి నర్సిరెడ్డి, ఎస్‌కే.హుసేన్, పాము సత్తయ్య, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు మండలం ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరిలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

అడ్డగూడూరు ప్రభాతవార్త:

జానకీపురం గ్రామంలోని బిక్కేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను అడ్డగూడూరు పోలీస్ వారు పట్టుకొని కేసు నమోదు చేశారు. వివరాలలోకి వెలితే జానకపీరం గ్రామానికి చెందిన ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్ ఒకటి కనిపించింది. సోనాలికా 740 డీఐ టీ/ఆర్.నెం. టీఎస్-30-ఏటీఆర్-6235 అనే నెంబర్ గల ట్రాక్టర్, ట్రాక్టర్ యాజమని, డ్రైవర్ గోడిశాల నరేష్ అడ్డగూడూరు మండలం జానకీపురం గ్రామం అతను ఇసుకను అక్రమంగా జానకీపురం గ్రామం బిక్కేరు వాగు నుంచి ఎలాంటి ప్రభుత్వ అనుమతి, లైసెన్స్ లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తూ చుట్టు పక్కల గ్రామాలకు రవాణా చేస్తున్నాడని ఎస్సై జి.ఉదయ్‌కిరణ్ తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక తరలింపు చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

శాలిగౌరారం 12 ప్రభాతవార్త



జూనియర్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని లేని పక్షంలో నిరవధిక సమ్మె చేస్తామని శాలిగౌరారం జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు చెట్టుపల్లి అశోక్ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రొటెషన్ పీరియడ్ ముగిసి సంవత్సరం అయినందున ప్రభుత్వం ఇంకా తమను రెగ్యులర్ చేయడం పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవేళ రెగ్యులర్ చేయని పక్షంలో ఈ నెల 28 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం సమ్మె నోటీసును ఎంపిడిఓ రేఖల లక్ష్మయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శుల సంఘం ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరేష్, ఉపాధ్యక్షురాలు రేణుక, కార్యదర్శులు కె.ఎన్.చారి. నాగరాజు, తేజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి చదువును ఇష్టంగా చదవాలి

శాలిగౌరారం 12 ప్రభాతవార్త



విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతస్థాయికి ఎదిగి చదివిన పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఎస్ఐ ఉప్పల సతీష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పి స్కూల్ సెంటర్‌లో ఒకేషనల్ పరీక్ష రాసిన పదవ తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ యంగలి రామకృష్ణగౌడ్ సహకారంతో ఎస్ఐ సతీష్ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం సతీష్ మాట్లాడుతూ ఇంటర్‌లో ఇష్టమున్న గ్రూప్ తీసుకొని కష్టపడి చదువుకోవాలని ముఖ్యంగా ఇంటర్ రెండు సంవత్సరాలు విద్యార్థి భవిష్యత్తుకు కీలక ఘట్టమన్నారు. ఈ టీనేజీ వయసులో విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బాధ్యతగా చదువుకొని చదువు చెప్పిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు కూడా వేగం లేకుండా జాగ్రత్తగా నడపాలన్నారు. సెల్‌ఫోన్లకు, సినిమా, సీరియళ్లకు బానిస కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బుడిగె శ్రీనివాస్, సభ్యులు చిర్రబోయిన శ్రీనివాస్, గుండ్ల రాంమూర్తి, హెల్త్ అసిస్టెంట్ మోలుగూరి భాస్కర్, కానిస్టేబుల్ నాగయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మృతుని కటుంబానికి ఆర్థిక సహాయం

గుండాల ప్రభాతవార్త:



మండలములోని బండ కొత్తపల్లి గ్రామములో బిఆర్ఎస్ పార్టీకి చెందిన గుర్రాల మల్లయ్య అకస్మాతుగా చనిపోయినందున వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు యాకన్న, సర్పంచ్ బిక్షమమ్మ, నాయకులు వెంకన్న, ఆంజనేయులు, సోమనర్సయ్య, నరేష్ రెడ్డి, సువర్ణ, అండాలు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మోటకొండూరు ప్రభాతవార్త:



మండల పరిధిలోని తేర్యాల గ్రామంలో ఇంద్రాల రాములు(53) అనే వ్యక్తి అనుమానస్పదంగా మృతి చెందాడు. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం తన వ్యవసాయ క్షేత్రం నుండి కల్లు తేవడం కోసం తాటి వనంలోకి పోతున్న క్రమంలో పోలంలో పడి చనిపోయాడు. మృతుడు ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు వెతుకుతుండగా రాములు పోలంలో చనిపోయివున్నాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు మోటకొండూరు ఎస్ఐ రాగి మధుసూదన్ తెలిపారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న వడ్డేపల్లి రవి



నాగారం 12 ప్రభాతవార్త

రంజాన్ మాసాన్ని పురస్కరించుకోని బుధవారం నాగారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ వడ్డేపల్లి రవి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందు ఆరగించి హాలయ్ బలయ్ తీసుకొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లింగయ్య, ఉపాధ్యక్షులు పంది శ్రీను, కమటం శ్రీను, ఎస్.కె.వలి హుస్సేన్, నాగుల్‌మీరా, ఎస్.కె.సైదా, సలీం, సత్యనారాయణ, మల్లేపాక శ్రీను, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల సంక్షేమానికి పెద్దపీట

నాగారం 12 ప్రభాతవార్త



యాదవుల సంక్షేమానికి తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఈటూరు గ్రామ సర్పంచ్ పేరాల సరిత యాదగిరి అన్నారు. బుధవారం రెండో విడత గొర్రెల పంపిణీపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ రెండో విడతలో 109 మందికి గొర్రెల యూనిట్లు మంజూరయ్యాయని తెలిపారు. కులం సర్టిఫికెట్, బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డు గ్రామపంచాయతీ కార్యదర్శికి అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శోభరాణి, ఎంపిఓ శ్రీనివాస్, మండల పశు వైద్యాధికారి బత్తుల రవి, ఎల్ఎస్ఏ మురళి, పంచాయతీ కార్యదర్శి భవాని, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు దాహార్తిని తీర్చడం అభినందనీయం

**మోత్కూరు, ప్రభాతవార్త :**

ప్రయాణికులకు బస్టాండ్‌లో దాహార్తిని తీర్చడం అభినందనీయమని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి జిల్లా చైర్మన్ డా.జీ.లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. బుధవారం మోత్కూరు బస్టాండ్ కేంద్రంలోని రెడ్‌క్రాస్ సొసైటీ మరియు ప్రజాభారతి, సాహితీ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో దివంగత విశ్రాంతి ఉపాధ్యాయులు సూరోజు తిరుపతయ్య శతజయంతిని పురస్కరించుకుని వారి కుమారుడు సూరోజు భాస్కరాచారి, యాదలక్ష్మి దంపతులు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా హాజరైన డా.జీ.లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ .. భాస్కరాచారి ప్రతి సంవత్సరం ప్రయాణికుల కోసం చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని, ప్రజలకు ఉపయోగపడే అన్ని కార్యక్రమాలకు రెడ్‌క్రాస్ సొసైటీ ఎల్లాప్పుడూ సహకారం అందిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాభారతి, సాహితీ



సంస్థ అధ్యక్షులు దేవినేని అరవింద్‌రాయుడు, కోశాధికారి గాదె వెంకటేశ్వర్లు, బుజులాపురం మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రగౌడ్, ప్రజాభారతి సభ్యులు తొర్ర ఉప్పలయ్య, బయ్యని వెంకటేశ్వర్లు, బయ్యని రాజు, బస్‌స్టేషన్ కంట్రోలర్ అనంతుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పట్టాలు అందజేసిన ఎమ్మెల్యే

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి బుధవారం పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ .. రూ.2.41 కోట్లు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. మొత్తం 100 ఇండ్లు మంజూరు కాగా 48 ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసినట్లు ఆమె వివరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా ఇండ్ల కేటాయింపు జరిగిందన్నారు. ప్రతి పేదవాడికి ఇండ్లు ఇవ్వాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ కల అని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం, జడ్పీటీసీ కే.నరేందర్‌గుప్తా, సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవితా ఇంద్రారెడ్డి, తహసిల్దార్ ఎం.జయమ్మ, ఎంపీడీవో యాదగిరి, డీఈ శభాన, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ప్రజల దహార్తి తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు

## -జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనిల్‌కుమార్ రెడ్డి

**వలిగొండ ప్రభాతవార్త:**

వేసవిలో ప్రజల దహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్థాలో కుంభం ప్రేమలత శ్రీనివాస్ రెడ్డి సాంఘిక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని, పట్టణంలో పోలీస్ స్టేషన్ చౌరస్థాలో, ఆరూర్‌లో, కసరబోయిన లింగయ్య యాదవ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రారంభించి మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలను ప్రతి వేసవిలో కుంభం ప్రేమలత శ్రీనివాస్ రెడ్డి సాంఘిక సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు. కసరబోయిన లింగయ్య తన సంపాదనలో కొంత సేవ చేయాలని గత సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పాత్రికేయున్ని



పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాహాయాన్ని అందించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కంకల కృష్ణయ్య, స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, ఎంపీపీ నూతి రమేష్ రాజ్, జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, తమ్ముల నర్సయ్య, బండారు నర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమ బాలనర్సింహ, గరిసే రవి, ఎంపీటీసీ ఎస్.రాంరెడ్డి, కొండూరు సాయి, కాసుల వెంకన్న, గులాం సందాని, ఎస్‌కే.రసూల్, మేడి ఆంజనేయులు, ఎమ్మె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బూడిద సత్తమ్మ సంతాప సభలో పాల్గొన్న మంత్రి

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బూడిద భిక్షమయ్య తల్లి బూడిద సత్తమ్మ దశ దిన కర్మ కార్యక్రమాన్ని మండలంలోని పారిపల్లిలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీనివాసగౌడ్, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగొడి మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, వివిధ పార్టీల నాయకులు సంతాప సభలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# రైతులకు అవగాహన సదస్సు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో బుధవారం ఏఈఓ ఉమారాణి ఆధ్వర్యంలో రైతులకు వరి నేరుగా విత్తడంపై రైతు పొలాలలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరిలో వెలుజలే పద్ధతి వలన కూలీల కొరతను అధిగమించి పెట్టుబడి తగ్గించవచ్చునని అన్నారు. ఎకరానికి రూ.4.5వేలను ఆదా చేయవచ్చని అన్నారు. విత్తనం ఎకరానికి 10 నుండి 15 కిలోల తగ్గించవచ్చానన్నారు. పద్ధతిలో నారు పెంపకంలో లేనందువలన వంటకాలం ఏడు నుండి పది రోజులు తగ్గుతుందన్నారు.విత్తనాలు నేరుగా చల్లడం వలన పిలకల సంఖ్య పెరిగి 10 నుండి 15% దిగుబడి పెరుగుతుందన్నారు. డ్రం సీడర్ పద్ధతిలో



వరి నాట్లు వేయాలని సూచించారు. వరి కంపోస్ట్ లాంటి సేంద్రియ పద్ధతులు ఉపయోగించి ఎరువులు తగ్గించాలని కోరారు. యూరియా, పొటాష్ ఎరువులను ఒకేసారి కాకుండా దపా దపాలుగా వాడుకోవాలని సూచించారు. ఈ పద్ధతులను పాటించి రైతులు అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పోగుల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బందికి సీపీఆర్‌పై అవగాహన

**మోత్కూరు, ప్రభాతవార్త :**



మోత్కూరు పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘూరెడ్డి అధ్యక్షతన వైద్యాధికారి డాక్టర్. హేమంత్‌కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులకు,మున్సిపల్ సిబ్బందికి సీపీఆర్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా సీపీఆర్‌ను ఏ విధంగా చేయవలెనని శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరించడమే హాత్ సే హాత్ జోడో యాత్ర సారాంశం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పార్టీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు, భువనగిరి నియోజకవర్గాల ఇంచార్జి కటం ప్రదీప్‌కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. హాత్ సే హాత్ యాత్ర ద్వారా ప్రతి మనిషిని కలిసి ప్రజా సమస్యలు తెలుసుకునే ధ్యేయంతో యాత్ర కొనసాగుతుందన్నారు. ప్రతి ఒక్క గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే పథకాలను వివరిస్తూ యాత్ర సాగుతుందని, బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలందరిని మోసం చేసిందని ఆరోపించారు. ఆ మోసాలను ప్రజలకు వివరించి, రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేసే పనులను హాత్ సే హాత్ యాత్ర ద్వారా ప్రజలోకి తీసుకొని వెళ్తమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చేస్తున్న కార్యక్రమాలు, పిలుపులన్నిటిని ఆలేరు నియోజకవర్గం విజయవంతం చేసి



ముందు వరుసులో ఉందని తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో అన్ని మండలాల నుండి పెద్ద మొత్తంలో సర్పంచులు, కాంగ్రెస్ పార్టీల చేరబోతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ బెదిరింపులకు భయపడదని, కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన పోరాటం చేస్తుందని, బడుగు బలహీన వర్గాల కోసం పోరాడుతుందని బీర్ల ఐలయ్య అన్నారు. టీపీసీసీ మెంబర్ అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, ఈరసారపు యాదగిరిగౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, వెంకటస్వామి, ఎంపీ పిలు, జడ్పిటీసీ, ఎనిమిది మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్ని శాఖల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**వలిగొండ ప్రభాతవార్త:**



మండలంలోని నాగారం గ్రామానికి చెందిన పలువురు ఇటీవల అనారోగ్యాలకు గురియై ఆసుపత్రి పాలు కాగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి తోట మణమ్మకు రూ.30వేలు చెక్, కోంపల్లి అంజయ్య రూ.12వేలు చెక్, కోంపల్లి బాలమ్మకు రూ.6వేల చెక్‌లు మంజూరి కాగా బుధవారం బీఆర్ఎస్ నాయకులు లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎండీ.సలీం, సత్యం, వెంకటేశం, చందు, శ్రీను, శేఖర్, అరుణ్, శంకరయ్య, రాములు, మహేష్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# రివార్డు అందుకున్న తుర్కపల్లి ఎస్ఐ రాఘవేందర్ గౌడ్

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

ఌగరిష్ట శిక్షా రేటును సాధించడమే లక్ష్యంగా పని చేసిన అధికారులకు రివార్డులు అందజేశారు. తార్నాకలోని ఐఐటీ సంస్థలో నిర్వహించిన రాచకొండ రివార్డు మేళ కార్యక్రమంలో రాచకొండ కమిషనర్ డిఎస్ చౌహాన్ చేతుల మీదుగా తుర్కపల్లి మండల ఎస్ఐ రాఘవేందర్ గౌడ్ రివార్డు అందుకున్నారు. నేర పరిశోధన దర్యాప్తులో నేరస్తులకు శిక్ష పడే లక్ష్యంగా



పనిచేయడంతో, సామాన్య, ప్రజల పట్ల నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో విడిచిపెట్టకుండా, నేరం ఎవరు చేసిన నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి చట్టప్రకారం శిక్షలు పడేలా చేసినందుకు తుర్కపల్లి మండల ఎస్సై రాఘవేందర్ గౌడ్‌తోపాటు పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ యాదవ్, సురేష్, అశోక్‌లు రివార్డు అందుకున్నాట్లు తెలిపారు.

# రెగ్యులరైజేషన్ చేయాలని ఎంపీపీకి వినతిపత్రం అందజేత

నూతనకల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:

జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్ పూర్తయిన సందర్భంగా వారిని రెగ్యులరైజేషన్ చేయాలని బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేసే విధంగా కృషి చేయాలని సంబంధిత ప్రజాప్రతినిదులను కోరారు. నాలుగు సంవత్సరాలు ప్రొబేషన్ పీరియడ్ పూర్తి అయిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగిందని తెలిపారు. తమకు మద్దతు తెలిపిన వారిలో పంచాయితీ కార్యదర్శులు గిలకత్తుల సుధాకర్,



ఎండి ఫరూక్, శ్రీనివాస్ ఎస్ఆర్‌కే శర్మ, ఎంపీఓ శశికళ, ఇసీ లక్ష్మయ్య, సీనియర్ అసిస్టెంట్ సంధ్యారేఖ, ఆఫీసు సిబ్బంది మద్దతు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు గంగరాజు, ఉమేష్ అనిల్, వెంకన్న, వెంకరెడ్డి, తాళ్లపెల్లి వెంకన్న, శ్రీనాత్, మదుసుదన్‌రెడ్డి, వి నోదం, శృతి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు చలమల పరామర్శ

చండూరు,ఎప్రిల్ 12,ప్రభాతవార్త :



చండూరు మండలం దోనిపాముల గ్రామానికి చెందిన సూర లక్ష్మమ్మ, చిలకరాజు లింగమ్మ అనే మహిళా ఉపాధి కూలీలు మంగళవారం ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెండడం జరిగింది.బుధవారం కాంగ్రెస్ పార్టీ నేత చలమల కృష్ణారెడ్డి స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 10వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా చండూరు టౌన్ అధ్యక్షులు వడ్డేపల్లి బాస్కర్, సోము లింగస్వామి, నీరెళ్ల పాండు,బురుకల భిక్షం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కిన్నెర హరికృష్ణను పరామర్శించిన రాజా రమేష్ యాదవ్

దేవరకొండ,ఎప్రిల్ 12,ప్రభాతవార్త :

టిఎస్పీఎస్సీ ,పదవ తరగతి ప్రశ్నా పత్రాల లీకేజిలపై దేవరకొండ



పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంలో పోలీసులకు , యువజన కాంగ్రెస్ శ్రేణులకు మద్య జరిగిన తోపులాటలో గాయపడ్డ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణను బుధవారం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్ దేవరకొండ పట్టణంలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగాఆయన వెంట యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొర్ర రామ్‌సింగ్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమర్ కాశీం, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, సుజిత్ యాదవ్, నేనావత్ పాండు నాయక్, కొర్ర బాలకృష్ణ,సేవానాయక్ ,ఖదీర్, సాయి రాథోడ్, కేస్యనాయక్, సతీష్,శేఖర్, చైతన్య,మధు, తదితరులు ఉన్నారు.

# ఖబరస్థాన్ మిగులు పనులకు శంకుస్థాపన

చండూరు,ఎప్రిల్ 12,ప్రభాతవార్త :



చండూరు మున్సిపల్‌లోని ఖబరస్థాన్ మిగులు పనులకు మునుగోడు శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ మిగులు పనులకు వ్యయ అంచనా 10లక్షల రూపాయలు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో మునసఇసపల్ చైర్‌పర్సన్ దోటి సుజాతవెంకన్న, కౌన్సిలర్లు కొండ్రెడ్డి యాదయ్య, కోడి వెంకన్న,అన్నెపర్తి శేఖర్,గుంటి వెంకటేశం, అనంత మంగమ్మ, గిరిధర్ మంచుకొండ సంజయ్, చిలుకూరి రాధిక . కోఆప్షన్ సభ్యులు ఎస్‌డి ఖైరుబేగం, ముజహిద్దిన్, రావిరాల నగేష్, కమిషనర్ ఖాజా మొయినొద్దిన్, ఎంపిడివో యాకూబ్‌నాయక్, ఎండి జిన్నాహైమద్, పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

నూతనకల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:



మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన పెసర ఆంజనేయులు గత కొద్ది రోజుల కింద అనారోగ్యంతో మృతి చెందగా తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం బుధవారం వారిని పరామర్శించి సర్పంచ్ చూడి లింగారెడ్డి 50 కేజీల బియ్యం బీఆర్ఎస్ గ్రామ అద్యక్షులు తాడూరి సైదులు గౌడ్ 25 కేజీల బియ్యం బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పన్నాల సైదిరెడ్డి ఐదువేల రూపాయలను ఆర్థిక సాయంగా ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మరికంటి పరమేస్, చౌగాని యాదగిరి, తండు మహేష్, మరికంటి సైదులు, మట్టపల్లి గంగయ్య, బాస్కర్, వెంకన్న, శ్రీహరి, లింగయ్య, మల్లయ్య, గంగారెడ్డి, లింగయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గార్లపాటి శేఖర్ జన్మదిన వేడుకలు

పెద్దవూర, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, నల్లగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు గార్లపాటి శేఖర్ పుట్టిన రోజు వేడుకలను టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో కొన్ని మధురానుభూతులు ఎప్పటికి మర్చిపోలేమని పెద్దవూర మండల కేంద్రంలో మీరు చూపించే అప్యాయత కూడా అలాంటిదేనన్నారు. దీనికి ఏమాత్రం తాను తగ్గేదే లేదని వారి ప్రేమకు సర్వదా దాసోహమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెఎస్ఆర్ యూత్ అధ్యక్షుడు ఆంజనేయులు, మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఆడెపు నాగార్జున, పెద్దవూర మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పులిమాల కృష్ణారావు, డీలర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటేశ్వర్లు, పోతునూరు గ్రామ మాజీ సర్పంచ్ పొదిళ్ల నరసింహ, ఎల్ఐసి రమావత్ శంకర్‌నాయక్, మాదిగ జేఏసి నియోజకవర్గ అధ్యక్షుడు నాయకులు పరమేష్, బిఎస్పి మండలాధ్యక్షుడు ముత్యాలు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి

గుర్రంపోడ్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:



మండల పరిధిలో గల ఉట్లపల్లి గ్రామంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కులమత బేధాలను లేకుండా హిందూ ముస్లింలు అన్నదమ్ములుగా కలిసిమెలిసి ఉండాలని మరియు అందరం ఒక కుటుంబం లాగా కలిసిమెలిసి ఉండాలని తెలిపారు. విందులో గ్రామ పెద్దలు, రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి మరియు గుర్రంపోడ్ సర్పంచి సైదిమియా, నాగార్జున చారి, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికో హటావో దేశ్‌కో బచావో వాల్ పోస్టర్లు ఆవిష్కరణ



తిరుమలగిరి 12 ప్రభాతవార్త

సిపిఐ జాతీయ కమీటీ పిలుపు మేరకు సిపిఐ ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకగర్గాలలో సిపిఐ ఇంటింటా ప్రచారాన్ని దిగ్విజయం చేసుకుంటూ ఈ నెల 14న హైదరాబాద్‌లో మొదలై మే 14న మహా సభతో ముగుస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి అన్నారు. నియోజకవర్గంలోని 9 మండలాల్లోని ప్రజా చైతన్య యాత్ర 16, 17 తేదీలలో తొండ గ్రామంలో ప్రారంభమవుతుందన్నారు. తిరమలగిరి తెలంగాణ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి అనంతరం నాగారం, అర్వపల్లి మండల కేంద్రాల్లో ప్రజా చైతన్య యాత్ర జరుగుతుందని చెప్పారు. సిపిఐ 75 సంవత్సరాల పాలనలో పేదలు, రైతులు, కార్మికులు వెనకబడిన వారికి మద్దతుగా భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు చేసిందని అన్నారు. ప్రజా చైతన్య యాత్రలో ప్రతి ఒకరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీకాంత్, అశోక్, ఎక్బాల్, సత్తయ్య, మల్లయ్య, కొమరయ్య, అంజయ్య, ఫయాజ్, ముత్యాలు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మెన్

తిరుమలగిరి 12 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని 5 మరియు 13వ వార్డులో మెప్మా ఆధ్వర్యంలో ఐకెపి వడ్ల కోనుగోలు కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ బుధవారం ప్రారంభించారు. కొనుగోలుకేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలని ఇసుక, దుమ్ము, తాలు లేకుండా ధాన్యాన్ని తీసుకవచ్చి ప్రభుత్వం ప్రకటించిన ధర ఏ గ్రేడ్ 2060, బి గ్రేడ్ 2040 పోందాలని సూచించారు. రైతులు నేరుగా ఐకెపి సెంటర్ వద్దకు రావాలని దళారులను ఆశ్రయించవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, కౌన్సిలర్లు సరిత, ప్రియలత, మెప్మా నాగేంద్ర, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి పిఎస్ జిల్లాలో మొదట, రాష్ట్రంలో ఏడవ స్థానం



తిరుమలగిరి 12 ప్రభాతవార్త

తిరుమలగిరి పోలిస్‌స్టేషన్ ఎస్ఐ శివకుమార్ ఆధ్వర్యంలో జిల్లాలో మొదటి ర్యాంకు, రాష్ట్రంలో ఏడవ ర్యాంకులో ఉన్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు. నేర సంబంధిత రికార్డుల నిర్వహణ, సమీక్ష సమావేశంలో రాష్ట్రంలో డిజిపి 20 పోలీస్‌స్టేషన్ల వివరాలను తెలియజేయగా అందులో తిరుమలగిరి పోలీస్‌స్టేషన్ జిల్లాలో మొదట, రాష్ట్రంలో ఏడవ స్థానం సాధించిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందికి, ఉన్నతాధికారులకు, ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

<u>*కట్టంగూర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*</u>



రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అయిట 'పాముల, కట్టంగూర్, కలిమెర, మునుకుంట్ల, ఈదులూరు తదితర గ్రామాల్లో ఐకెపి, పిఎసిఎస్‌ల ఆధ్వర ్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే చిరుమర్తి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, రైతులు ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. కేంద్రం కొనుగోలు విషయంలో నిర్లక్ష్యం చేసినా సిఎం కెసిఆర్ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వచ్చి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని గుర్తు చేశారు. రైతులు నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలని, రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, మండల తహశీల్దార్ గుగులోతు దేశ్యానాయక్, ఎంపిడిఓ పోరండ్ల సునీత, ఎఓ ఎస్.శ్రీనివాస్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుర్రం సైదులు, మండలపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, సిఇఓ మల్లారెడ్డి, ఎపిఎం చౌగోని వినోద, ఎపిఓ కడియం రాంమోహన్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి ముఖ్యమంత్రి కెసిఆర్

<u>*మాడ్గులపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*</u>




ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయం దండగ అన్న చోటే వ్యవసాయాన్ని పండుగచేసి చూపిన ఘనత రైతు పక్షపాతి ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందని వేములపల్లి ఎంపిపి పోకల శ్రీవిద్యారాజు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ మోసిన్ అలీ అన్నారు. మండలంలోని పాములపాడు, పోరెడ్డిగూడెం, చిరుమర్తి, అగామోత్కూర్, గుర్రప్పగూడెం గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని ఐకెపిలకు తరలించి ప్రభుత్వం అందిస్తున్న ఏగ్రేడ్ రూ. 2060, బిగ్రేడ్ రూ. 2040మద్దతు ధర పొందాలన్నారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మిర్యాల మధుసూధన్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మారుతి వెంకటరెడ్డి, ఎంపిడిఓ దండ జితేందర్ రెడ్డి, ఎపిఎం నిజాముద్దీన్, సిసి నాగయ్య, ఏఈఓలు రమ్య, దేవానాయక్, సర్పంచులు యాతం లక్ష్మీనరేందర్ రెడ్డి, పోరెడ్డి కోటిరెడ్డి, నాంపల్లి శ్రీశైలం, అగా అబ్దాల్, కర్ర వనమ్మఇంద్రారెడ్డి, నిర్వాహకులు యాతం మణెమ్మ, పావని, కొండా ఎల్లమ్మ, పతని సైదులు, భూపతి రేణుక, భూపతి శ్రీనివాస్, పందిరి సోనియా, కొండ్ర లలిత తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గులపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంఎల్ఎ

<u>*మాడ్గులపల్లి ఏప్రిల్ 12 ప్రభాతవార్త*</u>

మాడ్గులపల్లి మండల కేంద్రంలో తిప్పర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బుక్కెడు బువ్వకోసం గోసపడిన తెలంగాణ రాష్ట్రం నేడు ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో అన్ని అవరోధాలను ఆదిగమించి దేశానికి అన్నంపెట్టే స్థాయికి చేరుకొందన్నారు. రైతులు కష్టపడి పండించిన గిట్టుబాటు ధర అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పోకల శ్రీవిద్యారాజు, వైస్ ఎంపిపి సూదిరెడ్డి సుమలతశ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు పాశం సంపత్ రెడ్డి, జెర్రిపోతుల రాములుగౌడ్, సర్పంచ్ తూనం శోభరవి, ఎంపిటిసి వెన్న గోవర్ధనమ్మ, మాజీ ఎంపిటిసి కండిమల్ల రేణుక నరేందర్ రెడ్డి, నాయకులు గాదె వివేక్ రెడ్డి, కట్టా సిదార్థరెడ్డి, పుల్లెంల కొండలు తదితరులు పాల్గొన్నారు

## నాణ్యత ప్రమాణాలు పాటించండి..మద్దతు ధర పొందండి

<u>*మిర్యాలగూడ రూరల్,ఏప్రిల్ 12 ప్రభాతవార్త*</u>



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించే రైతులు ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం అవంతిపురంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే నలన్లమోతు భాస్కర్‌రావు, రాష్ట్రఅగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుసమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, అలగడప పాక్స్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణలతో కలిసి ప్రారంభించారు. బుధవారం మిర్యాలగూడ, అలగడప ప్రాథమిక వ్యవసాయ పరపతి కేంద్రాల అధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు మద్దతు ధరకు తమ ధాన్యం విక్రయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, ఎడిఎ పోరెడ్డి నాగమణి, మార్కెట్ కార్యదర్శి శ్రీధర్, సహాయకార్యదర్శి ఎం.కిరణ్‌కుమార్, రిజిష్టర్ రాంబాయి, నారాయణస్వామి, ఎఓ కళ్యాణ్‌చక్రవర్తి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, గడగోజు ఏడుకొండల్, మార్కెట్ సూపర్‌వైజర్లు గిరిప్రసాద్, సిఇఓ లచ్చయ్య, ఎఇఓలు అజ్మీరా సైదులు, స్వప్న, షఫీతదితరులు పాల్గొన్నారు.

## బిక్షానాయక్ స్ఫూర్తితో పేదల పక్షాన పోరాడాలి: రంగారెడ్డి

<u>*మిర్యాలగూడ అర్బన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త*</u>



పేదల పక్షాన పోరాటంతో పాటు నిత్యం ప్రజాసమస్యలపై ఉద్యమించి దుండగుల చేతిలో హత్యకు గురైన బిక్షానాయక్ స్ఫూర్తితో పేదల పక్షాన పోరాడాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లో జరిగిన కామ్రేడ్ మూడావత్ బిక్షానాయక్ 44వ వర్ధంతి సభలో అయన పాల్గొని మాట్లాడుతూ రిక్షా కార్మికుడిగా పనిచేస్తూ భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఎంతో మంది పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించిన ఘనత బిక్షానాయక్‌దేనన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు జగదీష్‌చంద్ర, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పాండు, రవినాయక్, శశిధర్‌రెడ్డి, గాదె పద్మ, మంగారెడ్డి, గోవర్ధిని, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహా అవిష్కరణను జయప్రదం చేయాలి

<u>*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 12:*</u>



ఈనెల 14వ తేదీన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్ నడిబడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహా అవిష్కరణకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు పిలుపునిచ్చారు. బుధవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో రూపుదిద్దుకుంటున్న అంబేద్కర్ విగ్రహా అవిష్కరణ కార్యక్రమానికి నాగార్జునసాగర్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అడెపు రామలింగయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామెర్ల జానయ్య, పెదమామ యాదయ్య, మడుపు వెంకటేశ్వర్లు, సురభి రాంబాబు, బందిలి సైదులు, పోతుగంటి తిరుమల్, బుర్రి మొగులయ్య, రావులపాటి లింగయ్య, కత్తుల సోమయ్య, తరి నాగయ్య, కొరేపాక మారయ్య, తరి వెంకన్న, యడవల్లి రాంబాబు, సింగారపు మహేష్, మద్దిమడుగు కిషోర్, సురేందర్, చిలుముల సంతోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గార్లపాటి శేఖర్ జన్మదిన వేడుకలు

<u>*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 12:*</u>



బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా కబడ్డీ అసొసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గార్లపాటి శేఖర్ జన్మదిన వేడుకలను జీఎస్ఆర్ యూత్ అధ్వర్యంలో బుధవారం హాలియాలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్‌ను కట్ చేసి అయనకు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఉర్లగొండ వెంకటయ్య, కొత్తపల్లి వార్డు మెంబర్ గార్లపాటి ఎల్లయ్య, రవిగౌడ్, కాశయ్యయాదవ్, మేదరి కోటేష్, తరి నాగరాజు, అయితగోని నరేందర్‌గౌడ్, ఊర శంకర్, దుబ్బ కోటేష్, కంచోజు మణికంఠ, పూల రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్, బైక్ ఢీకొని యువకుడు మృతి

<u>*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 12:*</u>



ట్రాక్టర్, బైక్ ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన అనుముల మండలం మారేపల్లి గ్రామ శివారులో బుధవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అనుముల మండలం కుపాస్‌పల్లి గ్రామానికి చెందిన ఎస్.కె. ఉస్మాన్(23) బైక్‌పై నల్లగొండకు వెళ్తుండగా కెకె కాల్వకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ మారేపల్లి గ్రామ శివారులో అతి వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొనడంతో ఉస్మాన్ తలకి, భుజానికి తీవ్ర గాయాలు కావడంతో ముక్కు, నోటి నుంచి రక్తం వచ్చి అక్కడక్కిడే మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం చేసి బంధువులకు అప్పగించారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని భార్య ఎస్.కె. ఇమామ్‌బీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. క్రాంతికుమార్ తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 12 ప్రభాతవార్త



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలోని చిక్కుళ్ళ లింగాలు భార్య చిక్కుళ్ళ చంద్రమ్మ అకాల మరణం చెందగా బుధవారం ఉదయం ఆమె పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత శంకర్ మరియు పాలక వర్గం సభ్యులు.లింగయ్యకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి పరామర్శించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, సాగర్ల సైదులు, బోయపల్లి నర్సింహ్మా, ఈగల మల్లికార్జున్, నంద్యాల మధుసుధన్ రెడ్డి, వార్డు సభ్యులు చిక్కుళ్ళ శివ, దండు శంకర్, మేడి శ్రీను, చిక్కుళ్ళ పాపులు, సూర ముత్యాలు, బొడ్డుపల్లి లింగయ్య, బోయపల్లి సాయి, చిక్కుళ్ళ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రొబేషన్ కాలాన్ని సర్వీసుగా పరిగణించి రెగ్యులర్ చేయండి

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 12 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమ ప్రొబేషన్ కాలాన్ని సర్వీసు కాలంగా పరిగణించి తమను రెగ్యులర్ చేయాలని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ప్రభుత్వాన్ని కోరారు.బుధవారం తమ ప్రొబేషన్ నాలుగు సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డిని కలిసి ఆయన సమక్షంలో కేక్ కట్ చేసి తమకు అవకాశం ఇచ్చిన ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ గతంలో ప్రభుత్వం ప్రకటించిన విధంగా రెగ్యులర్ చేయాలని ఎంపిపి ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో ఎంపిడిఓ యాదగిరి, ఎంపిఓ సత్యనారాయణ, జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నరేశ్, అలేందర్, గీతాంజలి, శ్రీకాంత్, రాంబాబు, రాణి,స్వరూప,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## యువనాయకునికి జన్మదిన శుభాకాంక్షలు

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 12 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు పుల్లెంల వెంకట్ జన్మదినం సందర్భంగా బుధవారం ఆయనను శాలువాతో సన్మానించి కేక్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఛైర్మన్ చిరుమర్తి మనోజ్ కుమార్.శుభాకాంక్షలు తెలిపిన వారిలో దుబ్బాక శ్రీధర్, నడింపల్లి నాగరాజు, బిఆర్ఎస్ పట్టణ శాఖ యూత్ అధ్యక్షుడు నడింపల్లి మహేశ్, కోఆప్షన్ సభ్యులు వాజిద్ అలీ, రాగిరి శివశంకర్ ఉన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎస్‌హెచ్‌ఓ

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 12 ప్రభాతవార్త




నల్లగొండ ఎస్పి ఆదేశాల మేరకు బుధవారం నార్కట్‌పల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)గా ఎస్సై డి.సైదాబాబు బాధ్యతలు స్వీక రించారు. అందరి సహకారంతో మండలంలో శాంతి భద్రతలను కాపాడడానికి పూర్తి కృషి చేస్తానని అన్నారు.

## మత్స్య కార్మికుల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



మత్స్య కార్మికుల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. లక్కారంలో నూతనంగా నిర్మించిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం భవన ప్రారంభోత్సవం బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మత్స్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సిఎం కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును మత్స్య కార్మికులు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. సహకార సంఘం అధ్యక్షులు పాశం సంజయ్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, డిఎఫ్ఓ రాజారాం, రవి నాయక్, స్థానిక కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, ఎండి.బాబా షరీఫ్, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార యదర్శులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గుండెబోయిన వెంకటేశం యాదవ్, మత్స్య కార్మికులు పాశం కృష్ణ, పాశం రఘుపతి, డైరెక్టర్లు జంగం రమేష్, పాశం యుగేందర్, శ్రీను, జంగయ్య, రాజు, లింగస్వామి, సత్తయ్య, కృష్ణ, గొడుగు యాదయ్య, పాశం శ్రీను, అంజయ్య, చక్రవర్తి, శ్రీను, మన్నెం నర్సింహా, కుమార్, శ్రీను, లింగస్వామి, విష్ణు, లక్ష్మయ్య, వెంకటేశం, శంకర్, నాయకులు కానుగు బాలరాజు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఆకుల ఇంద్రసేనారెడ్డి, గుండెబోయిన ఆంజనేయులు, దుబ్బాక శశిధర్‌రెడ్డి, ఊదరి వెంకటేష్ మహాజన్, సుక్క యాదయ్య తదితరులున్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులు వెంకటయ్య మృతి పట్ల దిగ్భ్రాంతి

చౌటుప్పల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు బొమ్మగాని వెంకటయ్య(98) మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి అన్నారు. వెంకటయ్య హైద్రాబాద్‌లో మంగళవారం ఆయన కుమారుడి గృహంలో మృతి చెందగా, మృతదేహాన్ని చౌటుప్పల్ మీదుగా స్వస్థలమైన సూర్యాపేటకు తరలిస్తున్న సమయంలో చౌటుప్పల్‌లో బుధవారం మృతదేహంపై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఆయన స్వర్గీయ బొమ్మగాని ధర్మభిక్షంతో కలిసి ఆయన చేసిన ప్రజా ఉద్యమాలను ఈ సందర్భంగా ప్రస్తుతించారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఐ రాష్ట్ర నాయకులు కెవిఎల్, బొమ్మగాని నాగభూషణం, మాజీ వైస్ ఎంపిపి బొంగు జంగయ్యగౌడ్, సిపిఐ నాయకులు ఉడుత రామలింగం , కొందూరు వెంకటేష్, రొండి నర్సింహా, నీళ్ల భిక్షపతి, వర్కాల రవి, అంజయ్య, ఎస్ఎ.రహమాన్, సుదర్శన్ తదితరులున్నారు.

## టిడిపితోనే తెలంగాణ అభివృద్ధి : మన్నె సంజీవరావు

బీబీనగర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



టిడిపితోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, రానున్న ఎన్నికల్లో టిడిపికి మరోసారి అవకాశం ఇవ్వాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నె సంజీవరావు కోరారు. మండలంలోని జియాపల్లి గ్రామంలో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకే పరిపాలన అందించిన ఘతన టిడిపికే దక్కిందన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి వారికి చట్ట సభల్లో ప్రాతినిధ్యం కల్పించిన ఘతన టిడిపిదేనన్నారు. తెలంగాణ ప్రాంత అభివృద్ధి టిడిపి హయాంలోనే జరిగిందన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం మరోసారి టిడిపికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యరమకంలో ఎలిమినేటి సుధాకర్‌రెడ్డి, సురకంటి జంగారెడ్డి, భరత్, భూషణ్, ఎర్రబోయిన రమేష్ యాదవ్, కల్లూరి నవీన్‌కుమార్, మీసాల నర్సింహా, రేగు బీరప్ప, కొండల్‌రెడ్డి, కనకరాజు, లక్ష్మయ్య, సురకంటి లక్ష్మారెడ్డి తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామానికి చెందిన గాదెపాక రాములు-అంజమ్మ దంపతులు అనారోగ్యంతో మృతి చెందారు. తల్లి దండ్రులను కోల్పోయి అనాథలైన అక్కా చెల్లెలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని నారాయణపురంకు చెందిన చిలువేరు భూపాల్-మహేశ్వరీల పెళ్లిరోజు సందర్భంగా బుధవారం వారిని పరమార్శించి వారి యోగ క్షేమాలను అగిడి తెలుసుకున్నారు. తమవంతు సహాయంగా సమకూర్చిన రూ.3 వేల నగదును వారికి అందజేశారు. భవిష్యత్తులో సైతం తమవంతు సహాయం అందించి అనాథ ఆడ బిడ్డలకు అండగా ఉంటామని దంపతులు తెలిపారు.

## ప్రేమ పేరుతో వంచన

**- ఇరువురిపై ఫోక్సో కేసు నమోదు**

దామరచర్ల ఏప్రిల్ 12 ప్రభాతవార్త



ప్రేమ పేరుతో మైనర్ బాలికను వంచించి శారీరక వాంఛ తీరు్చకున్న నిందితునికి, అతడికి సహకరించిన సే్నహితుడిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు రూరల్ సిఐ ముత్తినేని సత్యనారాయణ తెలిపారు.వివరాలలోకి వెళితే మండలంలోని కల్లేపల్లి గ్రామానికి చెందిన కోట సందీప్ అనే యువకుడు తన మరదలైన మైనర్ బాలికను ప్రేమిస్తున్నానంటూ వెంటబడి మాయ మాటలతో మభ్యపెట్టి తన స్నేహితుడు కనగల్‌మండలం బా లసాహెబ్‌గూడెంకు చెందిన ప్రవీణ్ ఇంటికి తీసుకువెళ్లి శారీరకంగా వాడుకోవడంతో బాలిక తల్లిదండ్రుల ఫిరా ్యదు మేరకు నిందితులు ఇరువురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్‌ల పట్ల అమాషంగా ఎవరు వ్యవహరించినా, ప్రేమపేరుతో వారికి సహకరించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట వాడపల్లి ఎస్ఐ మామిడి రవికుమార్, సిబ్బంది సతీష్ ఉన్నారు.

## సొంత ఇంటికోసం ఎదురు చూస్తున్న ప్రజలు

నేరేడుచర్లరూరల్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త

తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం సొంత ఇంటిస్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని వారికోసం రూ.3లక్షలు మంజూరు చేస్తామని ప్రకటించింది. ఎపుడు అమలు చేస్తారని సొంత ఇంటిస్థలం ఉన్నవారు ఎదురు చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అనేకచోట్ల డబల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మాణం చేసి లాటరీ పద్ధతిలో కేటాయించడం జరిగింది. అదేవిధంగా సొంత స్థలం ఉన్న మహిళల పేరుమీద రూ.3లక్షలు మంజూరు చేస్తామని ప్రకటించింది. ప్రభుత్వం వెంటనే రూ.3లక్షలు మంజూరు చేయాలని ప్రజలు కెసిఆర్‌ను కోరుతున్నారు.

## ఓటర్ జాబితా నుండి తొలగించిన ఓటర్ల వివరాలను మరోసారి పరిశీలన చేసి ధృవీకరించాలి

# రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:
ఓటర్ జాబితా నుండి తొలగించిన ఓటర్ల వివరాలను మరోసారి పరిశీలన చేసి ధృవీకరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. బుధవారం ఆయన రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి. రవికిరణ్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో ఫోటో సిమిలరీ ఎంట్రీ పరిశీలన, బూత్‌స్థాయి అధికారులు నియామకం అధార్ నమోదు తదితర అంశాలపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన, మరణించిన వారి పేర్లు, డూప్లికేట్ ఓట్లు జాబితా నుంచి తొలగించడం జరిగిందని, తొలగించిన ఓట్లకు సంబంధించి సంపూర్ణ సమాచారం అందుబాటులో ఉండాలని, తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలించి




ఎన్నికల కమీషన్ నిబంధనలు మేరకు అవసరమైన డాక్యుమెంట్ ఉన్నాయో లేవో ధ్రువీకరించాలని సూచించారు. ఓటరు జాబితా రూపకల్పనలో బూత్‌స్థాయి అధికారులది కీలక పాత్ర అని బూత్‌స్థాయి అధికారులు లేని చోట వెంటనే నియామకం పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 1747 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి పూర్తిస్థాయిలో 1747 బూత్ లెవల్ అధికారులు ఉన్నారని, బూత్ లెవల్ అధికారులు తహశీల్దార్ల ద్వారా ఓటర్ల జాబితా తొలగింపుకు గురైన ఓటర్లను పరిశీలించి అర్హులైన వారు వుంటే ధృవీకరణ చేసి ఓటర్‌గా నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అధనపు కలెక్టర్ భాస్కర్ రావు, జెడ్‌పిసిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఎస్‌డిసి యూనిట్ 2 రోహిత్‌సింగ్, ఆర్‌డిఓ జయచంద్ర రెడ్డి ఎన్నికల డిటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మౌళిక సదుపాయాల కల్పన కోసం నిరంతర కృషి

చౌటుప్పల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త
చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ప్రతి వార్డుల్లో మౌళిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడుతుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీలోని 9,10వ వార్డుల్లో మౌళిక సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుతో కలిసి ఎమ్మెల్యే పర్యటిచారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. కాలనీల్లో సిసి రోడ్లు, డ్రైనేజి కాలువల నిర్మాణాల కోసం స ్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా 9వ వార్డుకు సిసి రోడ్లు, డ్రైనేజి, స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు కేటాయించాలని కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్‌కుమార్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం నిధులు కేటాయిస్తామన్నారు. రజకులకు మంజూరు అయిన దోడిగాటు, కమ్యూనిటి హాల్ నిర్మాణాలను సైతం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సి పల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, గ్రం



థాలయ చైర్మన్ ఊడుగు మల్లేశంగౌడ్, మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు బొడిగె అరుణ బాలక్రిష్ణ, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, తాడూరి పరమేష్, కాలనీ వాసులు బీమగాని శ్రీరాములు, రెడమోని మల్లేశం, సుర్కంటి బాలరాంరెడ్డి, కొలను రాందాసు, మాలి భాస్కర్‌రెడ్డి, మలిగె బాలక్రిష్ణ, బక్కతట్ల సైదులు, దేవరకొండ స్కైలాబ్‌చారి, మలిగె నర్సింహా, రాచకొండ సైదులు, దేప రాజు, గోశిక సత్యం, వర్థం లింగస్వామి, మలిగె జంగయ్య, మలిగె సాయిలు, చిక్క బాలక్రిష్ణ, బూర్గు నర్సింహా తదితరులున్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి

## పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి

కట్టంగూర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త
కష్టకాలంలో పేద ప్రజలను ఆదుకునేందుకే రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకాలను ప్రవేశపెట్టిందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఎంఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముభారక్‌కు సంబంధించిన రూ. 1 కోటి 54లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు గొప్పవరం కల్యాణలక్ష్మి,షాదీముభారక్ పథకాలన్నారు. అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ పనిచేస్తూ దేశవ్యాప్తంగా గుర్తింపును పొందారన్నారు. అన్నివర్గాల్లో ఆనందం చూడాలన్నదే సిఎం కెసిఆర్ అభిమతమన్నారు. అదేవిధంగా మండలంలోని ఈదులూరులో రూ.20లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన దాదాపు 80మంది బిఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే చిరుమర్తి పార్టీ కండువాలను కప్పి



ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహా, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, మండల తహశీల్దార్ గుగులోతు దేశ్యానాయక్, ఎంపిడిఓ పోరండ్ల సునీత, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుర్రం సైదులు,ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పాలడుగు హరికృష్ణ, మండలపార్టీ అధ్యక్ష,కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి,ఎపిఎం చౌగోని వినోద,ఎంపిటిసిలు పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, తవిడబోయిన భవాణీ, పార్టీ నాయకులు గాజుల బుచ్చమ్మ, నకిరెకంటి నర్సింహా, ఇప్పలపల్లి శ్రీను పాల్గొన్నారు.

## మైనర్ బాలిక అత్యాచార కేసులో నిందితులపై ఫోక్సో కేసు నమోదు నిందితుల అరెస్ట్

మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త
మైనర్ బాలికన(17)ను ప్రేమిస్తున్నానని అపహరించి స్నేహితుని ఇంట్లో దాచి పెట్టి అత్యాచారం చేసిన కేసులో ఇద్దరిపై ఫోక్స్ కేసు నమోదు చేసినట్లు మిర్యాలగూడ రూరల్ సిఐ ముత్తినేని సత్యనారాయణ తెలిపారు. బుధవారం స్థానికంగా అయన తెలిపిన వివరాల ప్రకారం దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికను అమె మేనబావ కోట సందీప్ ప్రేమిస్తున్నానని చెప్పి ఇంటి నుండి తీసుకెళ్లి అమెను తన స్నేహితుడైన మేకల ప్రవీణ్ ఇంట్లో దాచి శారీరకంగా అనుభవించాడని, బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అత్యాచారంతో పాటు ఫోక్సో చట్టం కింద ఇరువురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అయన వెంట వాడపల్లి ఎస్ఐ రవిలున్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి ఏప్రిల్ 12 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచారు ్యలు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు నియోజకవర్గంలో చిరుమర్తి లింగయ్య పర్యటన

నకిరేకల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:
చిరుమర్తి లింగయ్య నేడు నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాలలో పర్యటించనున్నారు. ఉదయం 7 గంటలకు నకిరేకల్ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం, ఉదయం 7.30 ని.లకు నిమ్మ మార్కెట్ వద్ద పిఏసిఎస్ తాటికల్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం. ఉదయం 8 గంటలకు మంగళపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు ప్రారంభం, ఉదయం 8.30 ని.లకు తాటికల్ గ్రామంలో (నకిరేకల్ మండలం) ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం, ఉదయం 9 గంటలకు చందంపల్లి గ్రామంలో (నకిరేకల్ మండలం) ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం, ఉదయం 10 గంటలకు నెమ్మాని గ్రామంలో (నార్కట్‌పల్లి మండలం) పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన. ఉదయం 11 గంటలకు నార్కట్‌పల్లిపట్టణ కేంద్రంలో పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసెదరు.

## రైతుల సంక్షేమమే బీఅర్ఎస్ ప్రభుత్వ పాలన: ఎమ్మెల్యే భగత్



హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 12:
రైతు సంక్షేమమే ధ్యేయంగా బీఅర్ఎస్ ప్రభుత్వ పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం అనుముల మండలం శ్రీనాధపురం గ్రామంలో ఐకేపీ వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధట పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, నిడమనూరు ఎంపీపీ బొల్లం జయమ్మ, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, దొరేపల్లి వెంకన్న, సర్పంచ్‌లు బొప్పన విజయ్, ఎంపీటీసీ కొండ రమేష్, యాదయ్య, పాల్వాయి లింగయ్య, రామచంద్రారెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, రాములు, బిళ్లకంటి శ్రీనివాస్, నారాయణరెడ్డి, నరేందర్‌రావు, తహసీల్దార్ మంగా, ఎంపీడీవో లక్ష్మి, ఏవో సంతోసి, ఏపీఎం కళావతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.